

## డ్రాగో కంపెనీ ద్వారా రైతు సంఘంకు డ్రోన్

**చేజర్ల ఆగస్టు 06 (వార్తాప్రభ)** మండలంలోని చేజర్ల మడపల్లి తిమ్మాయి పాలెం రైతు సేవా కేంద్రంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమంలో పొదలకూరు అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ శివ నాయక్ మాట్లాడుతూ ఉలవపల్లి గ్రామంలో శ్రీ వెంకటేశ్వర రైతు సంఘంకి గ్రూప్ కి డ్రాగో కంపెనీ నుంచి డ్రోన్ ఇవ్వడం జరిగింది.సబ్సిడీ ద్వారా రైతు వాటా రెండు లక్షలు రూపాయలు కట్టాలి.ఎనిమిది లక్షలు రూపాయలు సబ్సిడీ ఇవ్వడం జరిగింది.డ్రోన్ జాయింట్ ఇన్స్పెక్షన్స్ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి పి.హిమ బిందు బ్యాంకు మేనేజర్ మరియు డ్రాగో కంపెనీ విఎఎలు రైతులు పాల్గొన్నారు.

## సూపర్వైజర్ సుధాను సస్పెండ్ చేయాలి

■ ఏడు సంవత్సరాలు ఒకటే చోట తిష్ట వేసిన సూపర్వైజర్ ■ బదిలీ వేటు పడ్డా ఆగని...సూపర్వైజర్ రాజకీయం ■ - సన్నిహితులతో ఉన్నతాధికారులకు లెటర్ల రాజకీయం... ■ ఈ అంశంపై జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించాలని కోరుతున్న అంగన్వాడీ సిబ్బంది



**దంతాలపల్లి ఆగస్ట్ 6 (వార్తా ప్రభ)** మండలంలో పెద్ద ముప్పారం సెక్టార్లు సూపర్వైజర్ గా పనిచేస్తున్న సుధా అంగన్వాడి టీచర్ల ఆ యాల పై అరాచకంగా వ్యవహరిస్తూ, మానసిక క్షోబకు గురిచేస్తుందని%ు% పత్రికల్లో వచ్చిన కథనాల,ఆధారంగా ఐసిడిఎస్ జిల్లా అధికారి శిరీష ఆదేశాల మేరకు సిడిపిఓ ఎల్లమ్మ విచారణ చేపట్టి,ఆమెపై బదిలీ వేటు వేసిన విషయం తెలిసిందే,అయినా కొంతమంది సన్నిహితులైన అంగన్వాడి టీచర్లను జిల్లా అధికారుల వద్దకు పంపించి నేను మంచిదాన్ని అంటూ ఇక్కడే ఉండేల చూడాలని,అనేక ప్రయత్నాలు చేస్తుందని ఆమె ఇదే ప్రాంతంలో ఉండడానికి అనేక ప్రయత్నాలు చేస్తూ రాజకీయం చేస్తుందని, అంగన్వాడి సిబ్బంది తెలియజేశారు,ఆమె వల్ల ఆత్మహత్యల్లే శరణ్యమని ఆమె వల్ల ఇబ్బంది పడ్డ అంగన్వాడీ టీచర్లు ఆయాలు ఆందోళన చెందుతున్నారు,ఇక ఆమె రాజకీయాలు మేము సాహించేది లేదని అన్నారు, ఆమె మాపై చేసిన ఆగడాలకు మేము తట్టుకోలేకపోయామని ఆమెను బదిలీ చేయడం కాదు వెంటనే సస్పెండ్ చేయ్యాలని కోరుతున్నారు,బదిలీ అయిన సుధా మరిపెడ మండలం తాళ్లఊకల్ కు ఇంకా బదిలీ పై వెళ్లకుండా దంతాలపల్లి మండలంలో ఆమె రాజకీయం ఏ మిటి...? ఇక్కడికి రావాల్సిన సూపర్వైజర్ ను ఇంకా పంపించకపోవడానికి అంతర్యం ఏమిటి..? అని సర్వత్ర ఉత్కంఠత నెలకొన్నది ఇకనైనా ఉన్నతాధికారులు స్పందించి వెంటనే బదిలీపై వెళ్లిన సూపర్వైజర్ బదిలీ తో పాటు సస్పెండ్ కుడా చేయాలని లేకుంటే ఉన్నత అధికారుల ఆఫీస్ల ఎదుట ఆందోళన చేపడుతామన్నారు., ఉన్నతాధికారులు మాట మార్చే మాకు చావులే శరణ్యమని ఆందోళన చెందుతున్న అంగన్వాడి సిబ్బంది. సూపర్వైజర్ సుధా రాజకీయాలపై జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి సుధా ను వెంటనే సస్పెండ్ చేయాలని అంగన్వాడీ సిబ్బంది డిమాండ్ చేస్తున్నారు.

## ఢిల్లీ జంతర్ మంతర్ లో వన్ వాయిస్... వన్ విజన్...

యునైటెడ్ బీసీ అనే నినాదంతో జరిగే మహా ధర్నా కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్ ఆగస్టు 6, (వార్తాప్రభ)** : స్వాతంత్ర భారతదేశంలో బహుజన వర్గాలకు విద్య,ఉద్యోగం,రాజకీయం ఆర్థికంగా అభివృద్ధి చెందడం కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, ఏఐసీసీ తెలంగాణ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టత్మాకంగా బీసీ కుల,జన గణన చేసి దేశానికి ఆదర్శనంగా నిలిచింది కావున కేంద్ర ప్రభుత్వం బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలనే డిమాండ్ తో బుధవారం ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద రాష్ట్ర ముఖ్యమంత్రి,ఉప ముఖ్యమంత్రి, టీపీసీసీ అధ్యక్షులు, ఏఐసీసీ పెద్దలు, ఏఐసీసీ తెలంగాణ ఇంచార్జ్, రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యే లు, ఎమ్మెల్సీ లు,కార్పొరేషన్ చైర్మన్ లు, బీసీ సంఘాల నాయకులు, ఇండియా కూటమి ఎంపీ లతో కలిసి మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ మహా ధర్నా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ మహా ధర్నా కార్యక్రమానికి లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ముఖ్యతిథిగా హాజరు కానున్నారు.

## ప్రొఫెసర్ జయశంకర్ ఆశయాలు అందరికీ మార్గదర్శకం

**మేడ్చల్ మల్కాజిగిరి ఆగస్టు 6,(వార్తాప్రభ)** తెలంగాణ ఉద్యమ స్ఫూర్తి, ప్రజాప్రతినిధుల ఆచరణకు దిక్సూచి అయిన ప్రొఫెసర్ జయశంకర్ జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శమని, ఆయన ఆశయాలను అనుసరించడమే నిజమైన నివాళి అవుతుందని జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి అన్నారు.

## ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ జయంతి!!

■ స్వరాష్ట్ర సాధనకై జీవితం అంకితం ■ జయశంకర్ చేసిన పోరాటాలు, త్యాగాలు మరువలేని ■ నీతి, నిజాయితీ, నిబద్ధత, సమయపాలన సార్ గొప్ప లక్షణాలు ■ రావడం పోలీస్ కమిషనరేట్ ఇన్చార్జి అడ్మిన్ ఏసిపి మల్లారెడ్డి





**పెద్దపల్లి/ గోదావరిఖని: ఆగస్టు 6 (వార్తాప్రభ ప్రతినిధి)**స్వరాష్ట్ర సాధనకై జీవితం అంకితం చేసిన మహనీయులు ప్రొఫెసర్ జయశంకర్ అని రావడం పోలీస్ కమిషనరేట్ ఇన్చార్జి అడ్మిన్ ఏసిపి మల్లారెడ్డి కొనియాడారు. ఈ మేరకు రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఇన్చార్జి అడ్మిన్ మల్లారెడ్డి మాట్లాడుతూ...... జయశంకర్ చేసిన పోరాటాలు, త్యాగాలు మరువలేని అన్నారు. నీతి నిజాయితీ నిరాడంబరత నిబద్ధత సమయపాలన కార్యశూరత వంటి మంచి లక్షణాలను ఆయన స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ పెంపొందించుకోవాలని సూచించారు. ఈ జయంతి వేడుకలలో ట్రాఫిక్ ఏసిపి శ్రీనివాస్, ఏఆర్ ఎసిపి ప్రతాప్, పిఓ శ్రీనివాస్, ఇన్స్పెక్టర్లు చంద్రశేఖర్ గౌడ్, భీమేష్, ఆర్ఐ లు శ్రీనివాస్, దామోదర్, మల్లేశం, వామన్ మూర్తి, ఇంద్రసేనారెడ్డి, సందీప్, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర సాధనకు జీవితాన్ని త్యాగం చేసిన మహనీయులు ప్రొఫెసర్ జయ శంకర్.

### కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్



**శేరిలింగంపల్లి,ఆగష్టు 6 (వార్తాప్రభ):**తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి వేడుకలను శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ ఆయన విగ్రహానికి పుష్పాంజలి ఘటించారు.ఈ సందర్భంగా ఆయన సేవలను స్మరించుకున్నారు.కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనకు జీవితాన్ని త్యాగం చేసిన జయశంకర్ సార్ మహానీయుడని కొనియాడారు. తెలంగాణ రాష్ట్ర తొలి,మలిదశ ఉద్యమాల్లో పాల్గొని తెలంగాణ రాష్ట్ర సాధన లక్ష్యంగా కొట్లాడిన వ్యక్తి ప్రొఫెసర్ జయశంకర్ సార్ అని అన్నారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు రాజు యాదవ్,డివిజన్ అధ్యక్షులు వీరేశం గౌడ్,సీనియర్ నాయకులు కొండల్ రెడ్డి,మాజీ కౌన్సిలర్ రాజేశ్వరమ్మ,ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్,గోవింద్ చారీ,వార్డ్ మెంబర్ శ్రీకళ వెంకటేశ్వర్లు, గోపినగర్ బస్తీ అధ్యక్షులు గోపాల్ యాదవ్,నటరాజ్ గుప్త,బాపునగర్ హనుమాన్ యూత్ ప్రెసిడెంట్ రాజ్ కుమార్,గచ్చిబౌలి విలేజ్ ప్రెసిడెంట్ సయ్యద్ నయీమ్,మాధవ హిల్స్ ప్రెసిడెంట్ వెంకటేశ్వర్లు, శేఖర్,రమణ,శ్రీనివాస్,సుభాష్ రాథోడ్,కుటుంబరావు,నర్సింహా, సత్యనారాయణ,మహేష్ చారీ, అశోక్,మహేందర్ సింగ్,నవీన్, నరేందర్,సుధాకర్ చారీ,వెంకట్ రాములు,సుగుణరావు,మోహన్ రావు,కుమార్ మహిళలు కళ్యాణి,లక్ష్మి,ఫాతిమ తదితరులు పాల్గొన్నారు.

## విజయవంతంగా అగర్వాల్ సమాజ్ మహిళా సేవిక 'సావన్ కీ సైర్'



**హైదరాబాద్ :ఆగస్టు 6 , ( వార్త ప్రభ ప్రతినిధి ):** అగర్వాల్ సమాజ్ మహిళా సేవిక అత్తాపూర్ శాఖ ఆధ్వర్యంలో బుధవారం 'సావన్ కీ సైర్' కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు. తొలుత లోటస్ టెంపుల్‌లో ప్రత్యేక పూజలు జరిగాయి. ఆ తర్వాత అగ్రసేన్ మహారాజ్ పూజతో కార్యక్రమం ప్రారంభమైంది. 'సావన్ కీ సైర్' సందర్భంగా ఆటలు, రుచికరమైన వంటకాల ఏర్పాటు, ఇతర వినోదాత్మక కార్యక్రమాలు నిర్వహించారు. మహిళలు కార్యక్రమాలను ఎంతగానో ఆస్వాదించడంతో వేడుక విజయవంతంగా ముగిసింది. అగర్వాల్ సమాజ్ తెలంగాణ అధ్యక్షులు అనిరుధ్ గుప్తా జీ, ఉపాధ్యక్షులు రూపేష్ అగర్వాల్ జీ, ఐపిపి మనీష్ అగర్వాల్ జీ కూడా ఈ 'సావన్ కీ సైర్' కార్యక్రమంలో పాల్గొనినిర్వహణను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షురాలు డింపుల్ అగర్వాల్, ఉపాధ్యక్షురాలు రాజ్ అగర్వాల్, కార్యదర్శి అంజు అగర్వాల్, సంయుక్త కార్యదర్శి సీమా అగర్వాల్, కోశాధికారి రిధిమా అగర్వాల్, కేంద్ర కమిటీ సభ్యురాలు నిధి అగర్వాల్ మహిళలందరూ ఉత్సాహంగా పాల్గొన్నట్లు అధ్యక్షురాలు డింపుల్ అగర్వాల్ వెల్లడించారు.

## అప్రమత్తతే రక్ష!!

■ డిజిటల్ మోసాలపై అవేర్నెస్ అవసరం ■ సైబర్ నేరాలు అరికట్టడానికి విద్యార్థుల నాటకం ■ రామగుండం సైబర్ క్రైమ్ సీఐ కృష్ణమూర్తి





**పెద్దపల్లి/ గోదావరిఖని: ఆగస్టు 6 (వార్తాప్రభ ప్రతినిధి)**సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని రామగుండం సైబర్ క్రైమ్ సీఐ కృష్ణమూర్తి విద్యార్థిని విద్యార్థులకు సూచించారు. ఈ మేరకు బుధవారం ప్రభుత్వ జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులకు సైబర్ నేరాల బారిన పడకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఆ పాఠశాల విద్యార్థులు డిజిటల్ నేరాలు ఎలా జరుగుతాయి వాటిని ఎలా ఎదుర్కోవాలి అనే అంశాలను కళ్ళకు కట్టినట్లుగా నాటకం ద్వారా చూపించారు. సైబర్ నేరాలు రోజురోజుకు పెరిగిపోతున్నాయన్నారు. అనుమానితులు కాల్ చేస్తే బ్యాంక్ వివరాలు, తదితర వాటిని తెలియజేయవద్దని అన్నారు. ఫోన్ లలో ఓటీపీ, ఓఎల్ఎక్స్, పేటీయం, ఫోన్ పే, గూగుల్ పే, ఈ కేవైసీ అప్‌డేట్ వివరాలు అడిగితే చెప్పకూడదని సూచించారు. సైబర్ నేరాలకు గురైనపుడు 1930 టోల్ ఫ్రీ నెంబరుకు వెంటనే డయల్ చేసి ఫిర్యాదు చేయాలని వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, టీచర్లు, సైబర్ క్రై బృందం వెంకటేష్, శ్రీనివాస్, సంతోష్ కుమార్, మౌనిక, అధిక సంఖ్యలో విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా ఇమ్రాన్ ప్రతాప్‌గార్హి జన్మదిన వేడుకలు



**కుత్బుల్లాపూర్ ఆగస్టు 6 (వార్తాప్రభ)** : రాజ్యసభ పార్లమెంటు సభ్యుడు, అఖిల భారత కాంగ్రెస్ కమిటీ మైనారిటీ విభాగం అధ్యక్షులు ఇమ్రాన్ ప్రతాప్‌గర్హి పుట్టినరోజు సందర్బంగా బుధవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమాంలో రాష్ట్ర జాయింట్ కన్వీనర్ టిపిసిసి మైనారిటీ విభాగం సమీర్ ఖాన్, కుత్బుల్లాపూర్ మైనారిటీ కన్వీనర్ కయ్యూమ్, చైర్మన్ జలీల్ ఖాన్, వర్కింగ్ చైర్మన్ విభాగం అమీర్ అలీ, ఎన్ఎంసి జనరల్ సెక్రటరీ కొలన్ జీవన్ రెడ్డి, మైనారిటీ అధ్యక్షులు అంజాద్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు బాల్ రెడ్డి, ప్రవీణ్, మల్లికార్జున్, ఫరీన్ ఖాన్, అఫ్సర్, రాధా తదితరులు పాల్గొన్నారు

వార్తా ప్రభ హైదరాబాద్

## తల్లిపాల సంస్కృతిని రక్షించుకుందాం!!

తల్లి పాలపై అపోహలకు లోను కావద్దు
తల్లి పాలతో బిడ్డలకు సంపూర్ణ ఆరోగ్యం
రామగుండం సిపిడిఓ అలేఖ్య



**పెద్దపల్లి/ రామగుండం: ఆగస్టు 6 (వార్తాప్రభ ప్రతినిధి)**తల్లిపాల సంస్కృతిని రక్షించుకుందాం అని రామగుండం సిపిడిఓ అలేఖ్య పిలుపునిచ్చారు. ఈ మేరకు బుధవారం అంతర్జాతీయ తల్లిపాల వారోత్సవాలను అల్లూరు సెక్టారులో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... పుట్టిన బిడ్డకు గంటలోపు తల్లి ముర్రుపాలు తాగించాలని సూచించారు. ఈ పాలు శిశువుకు దివ్యౌషధంగా పనిచేస్తాయని చెప్పా రు. ఈ పాలతో పిల్లల్లో వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని, బిడ్డ పుట్టిన తర్వాత ఆరు నెలల పాటు తల్లిపాలు మాత్రమే అందించాలని తెలిపారు. ఆరునెలల తర్వాత అనుబంధ ఆహారంతోపాటు తల్లిపాలు కూడా అందించాలని చెప్పారు. ఇలా బిడ్డకు పాలు ఇవ్వడం వల్ల తల్లికి రొమ్ము క్యాన్సర్ వచ్చే అవకాశం ఉండదని అన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ అమృత, అంగన్వాడీ టీచర్లు పల్లె సునీత, పూసల స్వప్న, ఆవుల స్వప్న, అన్నపూర్ణ, తార, పిల్లలు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఆరోగ్యవంతమైన సమాజానికి తల్లిపాలు దోహదం!!

■ అంగన్వాడీలో ఘనంగా తల్లిపాల వారోత్సవాలు
■ మానసిక, శారీరక ఎదుగుదలకు తల్లిపాలు శ్రేయస్కరం
■ 38వ అంగన్వాడి కేంద్రం నిర్వహకురాలు బి.రజిత



**పెద్దపల్లి/ గోదావరిఖని: ఆగస్టు 6 (వార్తా ప్రభ ప్రతినిధి)** ఆరోగ్యవంతమైన సమాజానికి తల్లిపాలు దోహదం చేస్తాయని రామగుండం నగరపాలక సంస్థ 38వ డివిజన్ ఇందిరానగర్ అంగన్వాడి కేంద్రం నిర్వహకురాలు బి.రజిత అన్నారు. ఈ మేరకు బుధవారం కేంద్రంలో అంతర్జాతీయ తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో నిర్వాహకురాలు రజిత మాట్లాడుతూ...... పుట్టిన గంటలోపు బిడ్డకు తల్లిపాలు పట్టడం వల్ల కలిగే ప్రయోజనాల గురించి గర్భిణీలకు, బాలింతలకు వివరించారు. అలాగే బిడ్డకు ఆరు నెలలు పూర్తయ్యే వరకు కేవలం తల్లిపాలు మాత్రమే తాగించాలి అని ఇతర ఎలాంటి పానీయాలు పెట్టకూడదని సూచించారు. తల్లిపాల ఆవశ్యకతను తల్లులకు అవగాహన కల్పించారు. చాలా మంది తల్లులు పిల్లలకు తేనె, నీళ్లు వంటివి పడుతుంటారని, అలా చేయడం వల్ల బిడ్డ అనారోగ్యానికి గురవుతారన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి ఆయా, డ్వాక్రా గ్రూప్ అధ్యక్షురాలు కొమురమ్మ, శంకరమ్మ, గర్భిణీ స్త్రీలు, బాలింతలు, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## తెలంగాణ సాధన లో క్రియాశీలకంగా వ్యవహరించిన ప్రో.జయ శంకర్

### కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి

**శేరిలింగంపల్లి,ఆగష్టు 6 (వార్తాప్రభ ):**చందానగర్ డివిజన్ లోని హుడా కాలనిలో విశ్వ బ్రహ్మణ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు..ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చందానగర్ డివిజన్ కార్పోరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి పాల్గొని జయశంకర్ సార్ చిత్రపటానికి నివాళులు అర్పించారు..ఈ సందర్భంగా చందానగర్ డివిజన్ కార్పోరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ సాధనలో ప్రొపేసర్ జయశంకర్ సార్ కిలక పాత్ర పోషించారని ఆయన సేవలను స్మరించుకున్నారు..తెలంగాణ రాష్ట్ర సాధనకు జీవితాన్ని త్యాగం చేసిన మహానీయుడని కొనియాడారు..1952 నాటి నాన్-ముల్కీ ఉద్యమం నుంచి ఆయన తెలంగాణ కోసం పోరాడుతూనే ఉన్నారు.. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర అవశ్యకతను మేధోపరంగా, ఆర్థికపరంగా,సామాజికపరంగా విశ్లేషించి,ప్రజలకు,విద్యార్థులకు ఆ విషయాన్ని అర్థమయ్యేలా చెప్పడంలో ఆయన కీలక పాత్ర పోషించారని తేలిపారు.ఈ కార్యక్రమంలో రాజశేఖరరెడ్డి,కృష్ణ,శ్రీనివాస్ రెడ్డి,సుందర్,సత్తిబాబు,రత్నకర్,శ్రీనివాస్,సి.వెంకటేష్,బోగేశ్వర్,సుధీర్, ఎస్ఆర్కె రాజు,లింగమూర్తి,పార్థ సారథి రాజేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు



# ఎడిటోరియల్

## మాచర్ల, నెల్లూరులపై జగన్ ఆరా.. నాయకులపై ఫైర్..!

పల్నాడు జిల్లా మాచర్ల, నెల్లూరు జిల్లాలు వైసీపీకి కొట్టిన పిండి. గత ఎన్నికలకు ముందు వరకు ఇక్కడ నాయకులు చేసిన హంగామా అంతా ఇంతాకాదు. తమకు తిరుగులేదన్నట్టుగా నాయకులు వ్యవహరించా రు. వాస్తవానికి వ్యక్తులు, నాయకుల బలంతోపాటు.. పార్టీ పరంగా కూడా వైసీపీ ఈ రెండు ప్రాంతాల్లోనూ పట్టు దక్కించుకుంది. దీనికితోడు.. మాచర్లలో పిన్నెల్లి రామకృష్ణారెడ్డి సుదీర్ఘ కాలంగా విజయం దక్కించుకున్నారు. దీంతో ఆయన హవా ఎక్కువగా ఉంది. ఇక, నెల్లూరులోనూ వైసీపీకి ఒకప్పుడు తిరుగులేదు.కానీ.. మారుతున్న పరిణామాలు.. రాజకీయాల నేపథ్యంలో గత ఎన్నికల్లో వైసీపీ అటు నెల్లూరు, ఇటు మాచర్లలోనూ.. వైసీపీ పట్టు వీగిపోయిన పరిస్థితులు ఏర్పడ్డాయి. వరుస కేసులతో పిన్నెల్లి ఇంటికే పరిమితం అయ్యారు. అంతేకాదు.. ఆయన పార్టీ కార్యక్రమాలకు కూడా దూరంగా ఉంటున్నారు. ఈ ప్రభావం.. తాజాగా జరిగిన ఎంపీపీ ఎన్నికలపై ప్రభావం చూపింది. ఒక్కరంటే ఒక్కరు కూడా మాచర్లలో జరిగిన ఎంపీపీ ఉప ఎన్నికలో పోటీకి ముందుకు రాలేదు. దీంతో అధికార టీడీపీ దీనిని ఏకపక్షంగా కైవసం చేసుకుంది.అలానే నెల్లూరులోనూ జరిగింది. పోనీ.. మాచర్లలో అంటే.. పిన్నెల్లి ఒంటరయ్యారు. కేసులతో ఉక్కిరి బిక్కి రి అవుతున్నారు కాబట్టి.. ఆయన బయటకు రాలేదని అనుకోవచ్చు. ఎంపీపీగా ఎవరూ బరిలో నిలిచే అవ కాశం కూడా లేకుండా పోయిందని భావించవచ్చు. కానీ, నెల్లూరుకుఏమైంది? ఇక్కడ చాలామంది నాయ కులు ఉన్నారు. పైగా మాజీ మంత్రి అనిల్ కుమార్ యాక్టివ్గా నే ఉన్నారు. అయినా.. ఇక్కడ కూడా వైసీపీ చేతులు ఎత్తేసింది. వాస్తవానికి పోటీలో ఉండి.. ఎన్నికలు జరిగి ఓడిపోతే.. సరే.. అని భావించవచ్చు.కానీ.. అసలు పోటీలో నిలబడేందుకు కూడా ఎవరూ ముందుకు రాలేదు. ఈ రాజకీయాలు మాకొద్దు.. అన్నట్టుగా నాయకులు వ్యవహారించారు. దీంతో నెల్లూరు జిల్లాలో జరిగిన ఎంపీపీ ఎన్నిక ఆదిలోనే ఏకపక్షంగా ముగిసిపోయింది. ఈ వ్యవహారంపై జగన్ ఆరా తీశారు. నాయకులు ఏమయ్యారు? ఎందుకు పోటీలో లేరంటూ.. జిల్లా ఇంచార్జ్లను ఆయన ప్రశ్నించారు. అయితే.. ఇప్పుడున్న పరిస్థితిలో నాయకులకు అవకాశం లేదని.. అధికార పార్టీ దూకుడు ఎక్కువగా ఉందని నాయకులు చెప్పుకొచ్చారు. దీనిపై జగన్ ఆగ్రహం వ్యక్తం చేసి.. భయపడుతున్నారా? అని వారిని ప్రశ్నించడం గమనార్హం.

## పెరుమాళ్లపాడులో తల్లిపాలు వారోత్సవాలు



**చేజర్ల ఆగస్టు 06 (వార్తాప్రభ)** మండలంలోని పెరుమాళ్లపాడు అంగన్వాడీ కేంద్రంలో బుధవారం అంతర్జాతీయ తల్లిపాలు వారోత్సవాల కార్యక్రమాన్ని నిర్వహించారు.అంగన్వాడీ టీచర్ సుభాషిని మాట్లాడుతూ తల్లిపాలు బిడ్డకు ఎంతో శ్రేష్ఠమని బిడ్డ పుట్టిన వెంటనే తల్లి తన బిడ్డకు ముర్రుపాలు తాపాలని అలా తాపినట్లయితే బిడ్డ ఆరోగ్యంగా ఉంటుందని తల్లులకు వివరించారు.డబ్బా పాలు పుట్టిన బిడ్డలకు తాపకూడదని తెలిపారు.ఈ కార్యక్రమంలో గర్భవతులు బాలింతలు పిల్లలు ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు

## మురికి కాలువ మొక్కలతో నిండి ఇండ్లలోకి వస్తున్న పాములు



**జగ్గయ్యపేట ఆగస్టు 6 (వార్తప్రభ)** పట్టణంలోని ఎన్ఎస్పి కాలనీ ఎదురుగా 1వ వార్డు, సిద్ధార్థ నగర్ 1వ వీధి, బొజ్జ డెంటల్ కి వెళ్లే మార్గంలో మురికి కాలువలో భారీగా చెట్లు పెరుగుట మరియు శుభ్రత లేకపోవుట వలన చుట్టుపక్కల ఇండ్లలోకి పాములు వస్తున్నాయని ఇండ్లలో చిన్న పిల్లలు ఆడుకుంటూ ఉంటారని మరియు రాత్రి ట్యూషన్ తర్వాత ఇండ్లకు వచ్చే సమయంలో రోడ్డుపైన పాములను చూసి భయపడుతున్నారని ప్రజలు తెలిపారు. చీకటి వేళలో వృద్ధులు రోడ్డు మీద విష క్రిమి కీటకాలు కనపడక నడక ప్రయాణం చేయాలంటే భయపడుతున్నారు కావున మున్సిపాలిటీ అధికారులకు మరియు ఒకటో వార్డు కౌన్సిలర్ సామినేని మనోహర్ కి విజ్ఞప్తి చేయునది ఏమనగా దగ్గర ఉండి కాలువ లో ఉన్న పిచ్చి చెట్లను మరియు రోడ్డు పక్కన పిచ్చి చెట్లను శుభ్రం చేయవలసిందిగా ప్రజలు కోరుతున్నారు.

## మిత్రుని హితోపదేశం

అల్ప బుద్ధులు ప్రమాదము
వెంటనే వదిలివేయుము
లేదంటే జీవితాన
తెచ్చును నరకయాతన
మితిమీరిన వ్యసనాలు
పాడుచేయు జీవితాలు
ఆదిలోనే త్రుంచాలి
పతనమగును కుటుంబాలు
మానాలి కోపగుణము
మదిలోని అహంకారము
అవే అవే హానికరము
అక్షరాల నిజము నిజము
శ్రేష్ఠమైన సుగుణాలు
విలువైన ఆభరణాలు



కల్గియుంటే క్షేమము
లేక బ్రతుకున క్షామము

బాలబంధు డా.గద్వాల సోమన్న
9966414580

## అనధికార లే-అవుట్లు మరియు ప్లాట్ల క్రమబద్ధీకరణ

### విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ యం



**విజయవాడ పశ్చిమ ఆగస్టు 6 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం జి.ఓ.ఎం.ఎస్.నెం.134, తేది 26-07-2025 ద్వారా, అనధికార లే-అవుట్లు మరియు ప్లాట్ల క్రమబద్ధీకరణ పథకం-2020 ని పొడిగించి సవరణ ఉత్తర్వులు జారీచేశారు. ఈ పథకం క్రింద రాష్ట్రంలో తేది.30-06-2025 వరకు వేసిన అనదికార లే-అవుట్లు / ప్లాట్లను నిర్ణీత అపరాధ రుసుము మరియు 14% ఓపెన్ స్పేస్ చెల్లించి క్రమబద్ధీకరించుకునే అవకాశం కల్పించుట జరిగిందని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ యం బుధవారం ఉదయం విడుదల చేసిన ఒక ప్రకటన ద్వారా తెలిపారు. అందులో భాగంగా ల్యాండ్ రెగ్యులరైజేషన్ స్కీమ్ దరఖాస్తు ప్రక్రియను తెలిపారు. లైసెన్సు సర్వేయర్ /ఇంజనీర్లు / ఆర్కిటెక్టు ద్వారా అనధికార లే-అవుట్ (నాన్-లే-అవుట్) లో ఉన్న మీ స్థలం ప్లాన్లు తయారు చేయించుకోని, అపరాధ రుసుములో 50% (లేదా కనిష్టం రూ.10,000) చెల్లించి, తేదీ.26-07-2025 నుండి 90 రోజులు లోపు (24-10-2025లోపు) ఆన్లైన్ లో (http://lrsdtcp.ap.gov.in/) దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. కార్పొరేషన్ సిబ్బంది క్షేత్ర తనిఖీ తర్వాత మిగిలిన రుసుములు మరియు 14% ఓపెన్ స్పేస్ చెల్లించి క్రమబద్ధీకరించుకోగలరని, ఎల్. ఆర్.ఎస్. 2020 పథకంలో పెండింగ్ లో ఉన్న దరఖాస్తు దారులు బాలన్స్ ఫీజులు డాక్యుమెంట్లు సమర్పించి క్రమబద్ధీకరించుకోవాలన్నారు.క్రమబద్ధీకరించని అనధికార లేఅవుట్లు / ప్లాట్లను నిరంతర నేరంగా పరిగణించి, చట్టం ప్రకారం ఉదాహరణాత్మక జరిమానా విధించబడుతుందని, అటువంటి ప్లాట్లకు విద్యుత్ సరఫరా, నీటి సరఫరా, డ్రైనేజీ మరియు స్వేచ్ఛా కాలువ సదుపాయాలు అనుమతించబడవని, అటువంటి ఆమోదం లేని లేఅవుట్లను రిజిస్ట్రేషన్ శాఖ యొక్క "నిషేధ ఆస్తి వాచ్ రిజిస్టర్"లో నమోదు చేయబడతాయని, అటువంటి స్థలములలో ఏదైనా అమ్మకం/హస్తాంతరణ లేదా లావాదేవీలు అనుమతించబడవని, భవన ఆమోద అధికారి ద్వారా అటువంటి ఆమోదం లేని లే-అవుట్లు/ప్లాట్లలో కట్టడ అనుమతులు పరిగణించబడవు. కావున అనధికార లే-అవుట్లు/ ప్లాటుల యజమానులు వారి ప్లాటులను క్రమబద్ధీకరించుకొనుటకు గాను, ప్లాట్ల యజమానులకు రాయితి కలదని కమిషనర్ అన్నారు. 14% ఓపెన్ స్పేస్ చార్జిలలో 50% రాయితీ. 45 రోజులలోపు (తేది. 10-09-2025 లోపు) పూర్తి రుసుము చెల్లించిన వారికి పీనలైజేషన్ చార్జీలలో 10% రాయితీ. 45-90 రోజుల మధ్య (24-10-2025 లోపు) చెల్లించిన వారికి పీనలైజేషన్ చార్జీలలో 5% రాయితీ. రైల్వే / రక్షణ శాఖల మార్గదర్శకాలలో పేర్కొన్న షరతులను పాటించాలి మరియు రైల్వే/రక్షణ శాఖల నుండి ముందస్తు ఎన్ ఓ సి (నో అబ్జెక్షన్ సర్టిఫికేట్) అవసరం లేదని కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు.డెవలపర్లు / భూమి యజమానులు అనధికార లే-అవుట్లు (నాన్-లే-అవుట్లు) లో ఉన్న అన్ని ప్లాట్ల వివరాలు , లే-అవుట్లను వెంటనే విజయవాడ నగరపాలక సంస్థ కు స్వయంగా / ప్రతినిధి ద్వారా సమర్పించాలని, అనధికార టి-అవుట్లు / ప్లాట్ల యజమానులు, ఈ 90 రోజుల లో (తేది. 24-10-2025 లోపు) ఆన్లైన్ ద్వారా క్రమబద్ధీకరించుకొనుటకు ప్రభుత్వం కల్పించిన ఈ సదవకాశాన్ని ఉపయోగించుకొనగలరని కమిషనర్ తెలిపారు.మరిన్ని వివరముల కొరకు విజయవాడ నగర పాలక సంస్థ కార్యాలయంలోని టౌన్ ప్లానింగ్ విభాగాన్ని సంప్రదించగలరని కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు.

## నేటి మధ్యాహ్నాం 11 వ,జాతీయ చేనేత దినోత్సవం వేడుకలు

### చేనేత కళా వెలుగులు అంశంపై కవి సమ్మేళనం



**విజయవాడ పశ్చిమ ఆగస్టు 6 :(వార్తా ప్రభ ప్రతినిధి)** అఖిల భారత పద్మశాలి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో గురువారం మధ్యాహ్నాం 2 గంటల నుండి 11వ జాతీయ చేనేత దినోత్సవ వేడుకల్ని విజయవాడలో లబ్బీపేట పద్మశాలి సేవాసంఘం ఏసీకళ్యాణమండపంలో జరపనున్నట్టు పద్మశాలి సంక్షేమ సంఘం కార్యదర్శి సూరేపల్లి రవికుమార్ తెలియజేశారు. పైడియ్య వీధిలో గల పద్మశాలి సేవాసంఘం కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో సూరేపల్లి రవికుమార్ మాట్లాడుతూ- చేనేత సమస్యలు-పరిష్కారాలు అంశంపై మేధావులతో చర్చాకార్యక్రమం వుంటుందని, అనంతరం 'చేనేత కళా వెలుగులు' అంశంపై కవి సమ్మేళనం జరుగుతుందని అన్నారు. ఈ కవి సమ్మేళనం వివిధ ప్రాంతాలకు చెందిన కవులు కవితాగానం చేస్తారన్నారు. పద్మశాలి సేవాసంఘం ఉపాధ్యక్షులు నీలి కనకదుర్గా ప్రసాదరావు మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో సాంస్కృతిక కార్యక్రమాలు వుంటాయని, ఆసక్తి గల కవులు, కళాకారులు తప్పక హాజరు కావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పద్మశాలి సేవాసంఘం అడ్వయిజరీ బోర్డు సభ్యులు కొలను కృష్ణ, మల్లెతీగ సాహిత్య సేవాసంఘం అధ్యక్షులు కలిమిశ్రీ, చొప్పా రాఘవేంద్రశేఖర్ పాల్గొన్నారు.

## విజయవాడ పశ్చిమ ఎమ్మెల్యే సుజనా చౌదరి ఆపన్న హస్తం

### బ్రెయిన్ ట్యూమర్ తో మృతి చెందిన చిన్నారి కుటుంబానికి రూ 10 వేల ఆర్థిక సాయం..

**విజయవాడ పశ్చిమ ఆగస్టు 6 :(వార్తా ప్రభ ప్రతినిధి)** కష్టాల్లో ఉన్న ఓ పేద కుటుంబానికి ఎమ్మెల్యే సుజనా చౌదరి ఆర్థిక సాయం అందించారు.52 వ డివిజన్ కొత్తపేట పోతిన అప్పన్న వీధి కొండ ప్రాంతంలో కే ఎర్రి నాయుడు, సత్యవతి దంపతులు తమ ఇద్దరి కుమార్తెలతో నివాసం అంటున్నారు.వారి చిన్న కూతురు కొల్లి జ్యోత్స్న(13) ఇటీవల బ్రెయిన్ ట్యూమర్ సోకి హఠాన్మరణం చెందింది. కుమార్తె మరణంతో తల్లిదండ్రులు తల్లడిల్లిపోయారు.నిరుపేదలైన చిన్నారి కుటుంబానికి ఆర్థిక సాయం అందించాలని స్థానిక కార్పొరేటర్ ఉమ్మడి వెంకటేశ్వరరావు,( చంటి) సుజనా మిత్రా కోఆర్డినేటర్ దొడ్డ రాజా ఎమ్మెల్యే సుజనా దృష్టికి తీసుకెళ్లారు ఎమ్మెల్యే సుజనా ఆదేశాలతో కార్యాలయ సిబ్బంది బుధవారం కొత్తపేటలోని వారి నివాసానికి వెళ్లి చిన్నారి తల్లిదండ్రులను పరామర్శించారు. రూ 10 వేలను ఆర్థిక సాయం అందించారు. కార్యకర్తలకు ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసానిచ్చారు.సాయం అందించిన ఎమ్మెల్యే సుజనా కు చిన్నారి తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కూటమి నేతలు కనకారావు, ఈగల సాంబ, రాజా, రాఘవ, రమేష్ ఎన్డీఏ కార్యాలయ సిబ్బంది చింతా సృజన్ (బాబీ ) పాల్గొన్నారు.



## సీఎంఆర్ ఏఫ్ చెక్కుల పంపిణీ చేసిన సామినేని ఉదయభాను




**జగ్గయ్యపేట ఆగష్టు 6 (వార్తప్రభ)** నియోజకవర్గం, జగ్గయ్యపేట మరియు వత్సవాయి మండలంలోని పలువురికి సిఎం సహాయ నిధి చెక్కులను ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను సిఫారసుతో ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సహకారంతో వివిధ అనారోగ్య కారణాలతో చికిత్స పొందిన నలుగురు లబ్ధిదారులకు సిఎంఆర్ఎఫ్ నుంచి చెక్కులు విడుదలయ్యాయి. సుమారు 1,27,095 రూపాయల విలువ గల చెక్కులను ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను వారి స్వగృహం నందు లబ్ధిదారులకు అందజేశారు. ఈసందర్భంగా సామినేని ఉదయభాను మాట్లాడుతూ ప్రభుత్వం ఆర్థికంగా ఎంతో ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ పేదప్రజల సహాయార్థం సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్కల్యాణ్ సహృదయంతో బాధితుల కోసం సహాయ నిధులు విడుదల చేయటం ఆనందదాయకమన్నారు. బాధితులందరి తరపున ముఖ్యమంత్రి కి మరియు ఉప ముఖ్యమంత్రి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఎన్డిఏ ప్రభుత్వంలో ఏ ఒక్కరూ కూడా ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశంతోనే ప్రజా సంక్షేమ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.జగ్గయ్యపేట పట్టణం కు చెందిన పసల ఏడుకొండలు కు 30,785/- జగ్గయ్యపేట మండలం షేర్ మహమ్మద్ పేట గ్రామానికి చెందిన గుండె ప్రమీలకు రూ 20,000/-, వత్సవాయి మండలం వత్సవాయి గ్రామానికి చెందిన రాయబారపు సైదులు కు రూ 51,310/-, గంగెల్లి గ్రామానికి చెందిన యేసు జానకి రాములుకు రూ. 25000/- మంజూరయ్యాయి. ఈ సందర్భంగా లబ్ధిదారులు తమ కష్ట కాలంలో ఈ మద్దతు అందినందుకు సంతోషాన్ని వ్యక్తం చేస్తూ. ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి కి మరియు ఉప ముఖ్యమంత్రి కి, కూటమి ప్రభుత్వానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకరరావు, పోచవరం గ్రామ సర్పంచ్ లేళ్ళ హరికృష్ణ రెడ్డి, జనసేన నాయకులు అవాల భవానీ ప్రసాద్, ఈమని కిషోర్ కుమార్, గాదెల రామారావు, భూక్యా రాజా, జె. రామ కోటేశ్వరరావు,చలమల శ్రీను, చిలుకూరి శిరీష, అన్నెపాక నరసింహారావు, ప్రవీణ్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు

## చేజర్లలో పలు పాఠశాలల ఆకస్మిక తనిఖీ





**చేజర్ల ఆగస్టు 06 (వార్తాప్రభ)** మండలంలోని వివిధ పాఠశాలల్లో మనబడి మన భవిష్యత్తు ఫేజ్ 2 లో తూర్పుపల్లి ఉన్నత పాఠశాలలో జరుగుతున్న తరగతి గదుల నిర్మాణాలతో పాటు మాముడూరు చేజర్ల ఆదూరుపల్లి ఉన్నత పాఠశాల లను సమగ్ర శిక్ష అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ వెంకట సుబ్బయ్య జిల్లా అకడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ సుధీర్ బాబు బుధవారం తనిఖీ చేశారు. ఫేస్ 2 కింద జరుగుతున్న పనులను చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. శిథిల స్థితిలో ఉన్న ఏటూరు ఎస్సీ పాఠశాల తరగతి గదిని పరిశీలించి నూతన తరగతి గదిని మంజూరు చేయడం జరుగుతుందని ఎపిసి వెంకట సుబ్బయ్య తెలియజేశారు. ఈ సంవత్సరం ఉన్నత పాఠశాలగా అప్గ్రేడ్ అయిన నూతక్కి వారి కండ్రిక పాఠశాలను సందర్శించి అదనపు తరగతి గదులకు అవసరమైన స్థలాన్ని పరిశీలించారు. వీరి వెంట మండల ద్వితీయ విద్యాశాఖ అధికారి డిసి మస్తానయ్య పాల్గొన్నారు.

## రహదారి ప్రమాదాలను నియంత్రించేందుకు పశువుల యజమానులతో సమావేశం



**మచిలీపట్నం ఆగస్టు 6 , ( వార్త ప్రభ ప్రతినిధి ):** బందరు సబ్ డివిజన్ పరిధిలో రహదారి ప్రమాదాలను తగ్గించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు బందరు డి.ఎస్.పి రాజా తెలిపారు. ఈ సందర్భంగా రోడ్లపై సంచరించే పశువుల వల్ల సంభవించే ప్రమాదాలను నివారించేందుకు, పశువుల యజమానులతో స్థానిక ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నందు అవగాహన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ దుర్గాప్రసాద్ , మాజీ గ్రంథాలయ చైర్మన్ గొర్రెపాటి గోపీచంద్ , ఇతర ప్రముఖులు పశువుల యజమానులు పాల్గొన్నారు.డిఎస్పీ మాట్లాడుతూ రహదారులపై పశువులు స్వేచ్ఛగా తిరగడం వల్ల అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని, రాత్రి వేళల్లో స్పష్టంగా కనిపించకపోవడం వల్ల తీవ్ర ప్రమాదాలు సంభవిస్తున్నాయని వివరించారు. పశువులను నియంత్రణలో ఉంచడం ప్రతి యజమాని బాధ్యత అని, ఇందుకు సంబంధించి నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవడం తప్పదని తెలిపారు. అలాగే రహదారులపై పశువులు తిరగకుండా ఉండేందుకు సహకరించాలని, పోలీసులకు సహకారం అందించాలన్నారు. ప్రజల ప్రాణాలతో పాటు వారి స్వంత ఆస్తులకూ రక్షణ కల్పించేందుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ముందుగా పశువుల యజమానులు వారి యొక్క పశువులను జాగ్రత్తగా వారి యొక్క స్థలాలలో కట్టుకునేలాగా ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని, అలా కాకుండా ఎవరైనా నిర్లక్ష్యంగా పశువులను విడిచితే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సమావేశంలో పలువురు పశువుల యజమానులు తమ వంతు బాధ్యతగా పోలీసులు సూచించిన మార్గదర్శకాలను పాటిస్తామని హామీ ఇచ్చారు.

## వీధిలైట్లు వేయండి మహాప్రభో




**జగ్గయ్యపేట ఆగష్టు 6 (వార్తప్రభ)** మండలంలోని షేర్ మహమ్మద్ పేట గ్రామంలో కొల్లి బ్రహ్మం వీధిలో గత 15 రోజుల నుండి వీధిలైట్లు వెలగకపోవడంతో వీధి అంతా అంధకారంలో ఉన్నామని ప్రజలు వాపోతున్నారు. బుధవారం గ్రామ సచివాలయం వద్ద సచివాలయం డిజిటల్ అసిస్టెంట్ సైదులుకు వీధిలైట్లు వేయాలని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా వీధిలైట్లు లేయాలని పంచాయతీ అధికారులను వేడుకున్నప్పటికీ పట్టించుకున్న దాఖలా లేవని, వీధిలైట్లు లేకపోవడం వలన పాములు, తేళ్లు బయటికి వస్తున్నాయని, దీంతో తాము భయాందోళనలో ఉన్నామని ఇప్పటికైనా స్పందించి గ్రామపంచాయతీ అధికారులు వెంటనే వీధిలైట్లు వేయాలని లేకపోతే ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు కోటా కృష్ణ, గ్రామస్తులు రామకృష్ణ, సిహెచ్ చంద్రశేఖర్, ఎం నాగేశ్వరరావు, నరసింహారావు, సీతారామయ్య తదితరులు పాల్గొన్నారు

## బోనమెత్తిన ఝాన్సీ రెడ్డి టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సి రాజేందర్ రెడ్డి



**తొర్రూరు ఆగస్టు 6 (వార్తా ప్రభ)** పట్టణంలో భక్తిశ్రద్ధల మధ్య బోనాల పండుగ బుధవారం ఘనంగా జరిగింది. గ్రామ దేవతకు బోనాల సమర్పణతో ప్రారంభమైన ఈ ఉత్సవం డప్పుల మోతలతో మార్మోగిపోయింది .ఈ వేడుకలో టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ హనుమండ్ల ఝాన్సి రాజేందర్ రెడ్డి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఝాన్సి రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ బోనాల పండుగ తెలంగాణ ఆరాధనా సంప్రదాయానికి ప్రతీక. ఇలాంటి ఉత్సవాల ద్వారా మన పూర్వీకుల సాంస్కృతిక వారసత్వాన్ని కొత్త తరాలకు పరిచయం చేయవచ్చు అని అన్నారు. మహిళల భక్తిశ్రద్ధకు, సమాజంలో వారి కీలకపాత్రకు బోనాలు ప్రతిరూపమని ఆమె పేర్కొన్నారు.జాతర సందర్భంగా గ్రామం అంతా ఉత్సాహవంతంగా కనిపించింది. డప్పు సప్పుల తో డీజే పాటలతో ఊరంతా పండుగ వాతావరణం నెలకొన్నది. ఈ సంవత్సరం ప్రజలు పాడిపంటలతో ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో చల్లగా చూడాలని ముత్యాలమ్మను వేడుకొన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, మండల అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా మణులు యువజన నాయకులు, గ్రామ పెద్దలు, భక్తజనం పెద్దఎత్తున పాల్గొన్నారు.

# సాగునీటి కోసం వైసిపి శ్రేణుల ఆందోళన...

## వెంటనే నీరు అందించాలని ఉప్పాల డిమాండ్

**పెడన ఆగస్టు 6 , ( వార్త ప్రభ ప్రతినిధి ):**సాగునీరు అందక రైతులు ఎదుర్కుంటున్న సమస్య గురించి వైసిపి నియోజకవర్గ ఇన్చార్జి ఉప్పాల రాము నిరసన వ్యక్తం చేసారు. టిడిపి కూటమి ప్రభుత్వ పాలనలో పెడన నియోజకవర్గంలోని బంటుమిల్లి కృత్తివెన్ను మండలాలలో వరిపైరు పొలాలకు సాగునీరు అందక రైతులు ఎదుర్కుంటున్న సమస్య గురించి రాము ఆందోళన వ్యక్తం చేసారు.బంటుమిల్లి కెనాల్ నకు కౌతరం లాకుల నుండి కృతివెన్ను వరకు కాలువ పారుదల అవుతుంది. ఈ కాలువ పరిధిలోని రైతాంగానికి 9 వందల క్యూసెక్కుల సాగునీరు కాలువలలో పారుదల ఉంటేనే చిట్ట చివరన ఉన్న కృత్తివెన్ను మండలములోని ప్రతి ఎకరాకు సాగునీరు అందిచడం సాధ్యమవుతుంది.9 వందల క్యూసెక్కుల ప్రవాహం నిలకడగా ఉండి మల్లేశ్వరం బ్రిడ్జి వద్ద 5 అడుగుల మేర నీరు ఉంటేనే కృత్తివెన్ను మండల రైతులకు పూర్తి స్థాయిలో అందిచడం సాధ్యమవుతుంది.కానీ మల్లేశ్వరం బ్రిడ్జి వద్ద కేవలం 3 అడుగుల నీరు మాత్రమె పారుదల ఉండటం వలన వరి పోలములలోనికి నీరు అందడం లేదు.బంటుమిల్లి కాలువ పైన సరైన పర్యవేక్షణ లేక పూడిక ఏర్పడటం కాలువలలో గుర్రపుడెక్క తూతికాడ తొలగించకపోవం వలన సాగునీరు దిగువ ప్రాంతము వరకు వెళ్ళడం లేదు.పెడన నియోజకవర్గ రైతులకు పూర్తి స్థాయిలో సాగునీరు కాలువలకు విడుదల చేయకపోవడం వలన నీరు లేక నారుమడులు వెదజల్లిన వరి పైరు ఎండిపోవుచున్నవి.కాలువలలో నీటి పారుదల



లేనందువలన రైతులు ఆయిల్ ఇంజిన్ లతో నీటిని ఎత్తిపోస్తున్నారు. రైతులకు డీజిల్ భారము అగుచున్నది. ఇప్పటి వరకు రైతులు వరిపైరును కాపాడడానికి అధికమైన ఖర్చును చేసియున్నారు.ఒకవైపు ప్రకాశం బ్యారేజు నుండి వరద నీరు సముద్రం పాలు అవుతుంటే పెడన నియోజకవర్గాములోని బంటుమిల్లి, కృతివెన్ను మండలాల పంట భూములు నీరు అందక బీడు బారి పోతున్నాయి.సాగునీటి ప్రాజెక్ట్ లలో అవసరమైన నీరు అందుబాటులో ఉన్నా కూడా పెడన నియోజకవర్గములోని సాగుభూములకు పూర్తి స్థాయిలో నీటిని సరఫరా చేయడం లో ఈ కూటమి ప్రభుత్వము విఫలమయినది.పెడన నియోజకవర్గాములోని బంటుమిల్లి కృతివెన్ను మండలాల పంట భూములలో సాగుచేస్తున్న వరిపైరును కాపాడాలంటే బంటుమిల్లి కెనాల్ లోని కౌతవరం లాకుల నుండి పూర్తి స్థాయి లో నీటిని విడుదల చేయవలసినదిగా మరియు కెనాల్ లో గుర్రపుడెక్క,తూటి కాడ తొలగించుటకు చర్యలు చేపట్టాలని ఉప్పాల రాము డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీలు కూనసాని గరుడప్రసాద్ చినబాబు జడ్పీటీసీ మైలా రత్నకుమారి జన్యావుల ఝాన్సీ ముత్యాల నాగేశ్వరరావు మాజీ జెడ్పిటిసి తిరుమాని శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



## ఇదీ లక్ష్య సాధన అంటే...హోంగార్డు నుండి కానిస్టేబుల్ వరకూ అడుగులు

పోలీసు కానిస్టేబుల్స్ గా సెలెక్ట్ అయిన హోంగార్డులను మేమేంటోతో సత్కారాలు

అభినంధించిన నగర పోలీసు కమిషనర్ శ్రీ ఎస్.వి.రాజ శేఖర్ బాబు

**విజయవాడ పశ్చిమ ఆగస్టు 6 :(వార్తా ప్రభ ప్రతినిధి)**మూడు రోజుల క్రితం ప్రభుత్వం వారు విడుదల చేసిన పోలీసు కానిస్టేబుల్ ఫలితాలలో విజయవాడ లో హోంగార్డులుగా పనిచేస్తూ కానిస్టేబుల్స్



గా సెలెక్ట్ అయిన 21 మంది హోంగార్డులను బుధవారం పోలీసు కమిషనర్ వారి కార్యలయం నందు పోలీసు కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు కానిస్టేబుల్స్ గా సెలెక్ట్ అయిన హోంగార్డులతో సమావేశం అయ్యి వారితో మాట్లాడి వివరాలను తెలుసుకుని వారిని అబినంధించి మేమేంటో తో సత్కరించారు.ఈ సందర్భంగా నగర పోలీసు కమిషనర్ మాట్లాడుతూ....... ముందుగా సెలెక్ట్ అయిన హోంగార్డులను అభినంధించారు. వారు ఏం చదువుకున్నారు, వారికి టెక్నాలజీ పరంగా ఏం నేర్చుకున్నారు అనే విషయాలను అడిగి తెలుసుకున్నారు. కుటుంబ పరంగా వారి స్థితిగతులను గూర్చి అడిగి తెలుసుకున్నారు, పెళ్ళైన హోంగార్డుల యొక్క భార్యలు ఏం చదువుకున్నారు, ఉద్యోగం చేసేవారు ఎంతమంది, అడిగి తెలుసుకుని మహిళలు కూడా జాబ్ చేసేలాగా వారిని ప్రోత్సహించాలని తద్వారా కుటుంబ పరిస్థితులు ఆర్థికంగా మెరుగుపడి పిల్లలు ఉన్నత స్థాయిలకు చేరుకుంటారని పలు సూచనలు చేశారు. ఈ క్రమంలో సిబ్బంది ప్రతి ఒక్కరూ టెక్నాలజీ పరంగా సి.సి.కెమెరాల పర్యవేక్షణ, డ్రోన్స్ ఆపరేట్ చేయడం, సి.సి.టి.ఎన్.ఎస్., కంప్యూటర్ స్కిల్స్, సి.డి.ఆర్.అనాలసీస్ మొదలైన టెక్నాలజీ తెలిసి ఉండాలని, శిక్షణా కేంద్రాలలో కొత్తగా వచ్చిన చట్టలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, అన్నిటిలో మెరుగ్గా రాణించి రోల్ మోడల్ గా నిలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అడ్మిన్ డి.సి.పి. శ్రీమతి కె.జి.వి.సరిత, హోంగార్డు ఆర్.ఐ. సుధాకర్ రెడ్డి , ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్‌సీపీ నాయకుల పై టీడీపీ గూండాల దాడి హేయమైన చర్య

### బొట్లా రామారావు, వైఎస్సార్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి



**ఒంగోలు, ఆగస్టు 6 , ( వార్త ప్రభ ప్రతినిధి ):** రాష్ట్ర వైఎస్ఆర్‌సీపీ పార్టీ బీసీ విభాగం అధ్యక్షులు,ఎమ్మెల్సీ రాచగొల్ల రమేష్ మరియు ఇంకా కొంతమంది వైసీపీ నాయకులపై టీడీపీ వారు తెచ్చిన కిరాయి గూండాలు ఎన్నికల నిబంధనలను అతిక్రమించి అధికార బలంతో బరి తెగించి రెచ్చిపోయి దాడి చేయడాన్ని వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొట్లా రామారావు తీవ్రంగా ఖండించారు.కడప జిల్లా పులివెందుల జెడ్పీటీసీ ఉప ఎన్నికల నేపథ్యంలో భాగంగా ఈ రోజు ఎమ్మెల్సీ రమేష్ తదితరులపై జరిగిన దాడి అమానుషమని, వాహనాలను ధ్వంసం చేసి మన పార్టీ నాయకుల పై జరిగిన దాడి ని ఖండిస్తూ రేపు రాష్ట్రంలోని అన్ని జిల్లాలు, నియోజకవర్గాలు, మండలాల లో రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు నిరసన ప్రదర్శనలు జరిపి మహాత్మా జ్యోతీబాపూలే విగ్రహాలు వద్ద ఆందోళన, నిరసన ప్రదర్శన లను చేపట్టి జయప్రదం చేయాలని బొట్లా రామారావు పత్రికా ప్రకటన ద్వారా కోరారు.

## కృష్ణా మిల్క్ యూనియన్ రైతులకు 1,79,77,852 కోట్ల రూపాయల బోనస్ పంపిణీ చేసిన చైర్మన్ చలసాని



**హనుమాన్ జంక్షన్,ఆగస్ట్ 6(వార్తాప్రభ)**కృష్ణా మిల్క్ యూనియన్ చరిత్రలో చిరస్థాయిగా నిలిచి ఉంటుందని చైర్మన్ చలసాని ఆంజనేయులు అన్నారు. బుధవారం హనుమాన్ జంక్షన్ క్లస్టర్ లోని హనుమాన్ జంక్షన్ పాల శీతల [redacted]

# ఇండియన్ ఇన్ఫర్మేషన్ సర్వీస్ విశ్రాంతి అధికారి

## డా. పి. జె. సుధాకర్ కన్నుమూత

### సంతాపం తెలిపిన పి.ఐ.బి., సి.బి.సి. అధికారులు, సిబ్బంది



**విజయవాడ, ఆగస్టు 6 , ( వార్త ప్రభ ప్రతినిధి ):**ఇండియన్ ఇన్ఫర్మేషన్ సర్వీస్ విశ్రాంతి అధికారి డా. పి. జె. సుధాకర్ ఈ రోజు మధ్యాహ్నం ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్నం పెందుర్తిలో గుండెపోటుతో మరణించారు. అంత్యంత పేదరికం నుండి అత్యున్నత స్థాయికి ఎదిగిన డా. సుధాకర్ భారతదేశంలోని అత్యంత ప్రతిష్టాత్మకమైన ప్రభుత్వ సమాచార సంస్థలైన ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో, ఆల్ ఇండియా రేడియో, దూరదర్శన్, యోజన వంటి సంస్థల్లో వివిధ స్థాయిలలో న్యూ ఢిల్లీ , బెంగళూరు , భోపాల్, హైదరాబాద్ , విశాఖపట్నంలలో రెండున్నర దశాబ్దాలకు పైగా ఆయన సేవలందించారు. ఆయన వృత్తిపరమైన ప్రయాణం ధైర్యం, నిష్ఠ, మౌనమైన అంకితభావానికి నిదర్శనంగా నిలుస్తుంది. ఆయన చివరి పోస్టింగ్ అయినా ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో , హైదరాబాద్ నుండి అడిషనల్ డైరెక్టర్ జనరల్ హోదాలో పదవీ విరమణకు పొందారు.న్యాయశాస్త్రంలో డాక్టరేట్ సహా పలు డాక్టరేట్ లు, అనేక విద్యా అర్హతలను కలిగి వ్యక్తి డా. పి. జె. సుధాకర్. ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో హైదరాబాద్ అడిషనల్ డైరెక్టర్ జనరల్ శృతి పాటిల్ , ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో విజయవాడ డైరెక్టర్లు సురేష్ కుమార్ , రత్నాకర్, ఇతర అధికారులు, సిబ్బంది ఆయన మృతి పట్ల సంతాపం తెలియచేసారు. ఆయన భౌతిక దేహానికి రేపు ఉదయం విశాఖపట్నంలో అంత్యక్రియలు నిర్వహించనున్నారు

## సుపరిపాలన తొలి అడుగు -యానాదుల కాలనీ ప్రజల సమస్యలకు ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య స్పందన



**జగ్గయ్యపేట ఆగష్టు 6 (వార్తప్రభ)**పట్టణం 1వ వార్డు యానాదుల కాలనీసుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య పాల్గొని ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా విని వెంటనే పరిష్కార చర్యలు చేపట్టారు.ప్రజలు కరెంటు అంతరాయాలు, మంచినీటి సమస్యలు, దొంగతనాల సమస్యలు ఎమ్మెల్యే కి వివరించగా, ఆయన వెంటనే విద్యుత్, మున్సిపల్, పోలీసు అధికారులను పిలిపించి అత్యవసర సమావేశం నిర్వహించారు. నీటి సరఫరా మెరుగుపరచాలని, విద్యుత్ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. భద్రతా చర్యలుపోలీసు సీఐ వెంకటేశ్వర్లు ప్రాంతాన్ని పరిశీలించి సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్నారు. దీనికి మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్రరావు, పట్టణ టీడీపీ ప్రధాన కార్యదర్శి మైనేని రాధాకృష్ణ, 1వ వార్డు కౌన్సిలర్ సామినేని మనోహార్ ఖర్చును భరించేందుకు ముందుకు రావడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

**పట్టా సమస్య పరిష్కారం** గాంధీనగర్ మన్సూర్ వీధిలోని 41 ఇళ్లకు సంబంధించిన పట్టా సమస్యలపై ప్రజలు వివరించగా, ఎమ్మెల్యే వెంటనే రెవిన్యూ అధికారులను సంప్రదించి, ప్రభుత్వ జి.ఓ ప్రకారం త్వరలోనే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.

**రాబోయే చర్యలు** రెండు రోజుల్లో అన్ని శాఖల అధికారులతో అత్యవసర సమీక్షా సమావేశం నిర్వహించి సమస్యల పరిష్కారానికి మరింత సమగ్ర చర్యలు తీసుకుంటానని ఎమ్మెల్యే ప్రకటించారు.స్థానిక ప్రజలు ఎమ్మెల్యే తక్షణ స్పందన, సమస్యల పరిష్కార ప్రయత్నాలను ప్రశంసిస్తూ కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్రరావు, మైనేని రాధాకృష్ణ, 1వ వార్డు కౌన్సిలర్ సామినేని మనోహార్, బొల్లెపల్లి భోజరాజు, చలసాని నాని, సిమ్మసర్తి వెంకటేశ్వరరావు, వల్లపుదాసు తిరుపతిరావు, కటికల శ్యామ్లక్, గింజుపల్లి కృష్ణ, షేక్ జానీ, అన్నెపాక నాగయ్య, షేక్ భాష తదితరులు పాల్గొన్నారు.

## వివాహ మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) శ్రీరాం సాయిప్రసాద్



**జగ్గయ్యపేట ఆగష్టు 6 (వార్తప్రభ)**తెలంగాణ రాష్ట్రం, బోనకల్లు గ్రామంలో ఉన్న షిరిడి సాయిబాబా గుడి ఫంక్షన్ హాల్ నందు నిర్వహించబడిన వత్సవాయి మండలం గ్రామానికి చెందిన గద్దం నాగరాజు కుమార్తె వివాహ మహోత్సవం వేడుకలోజగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య),వారి సోదరుడు శ్రీరాం సాయి ప్రసాద్ పాల్గొని నూతన దంపతులకు అక్షింతలు వేసి, తమ ఆశీర్వాదాలు కల్పించారు.ఈ సందర్భంగా వారు దంపతుల శుభసంఘటనకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, సద్గృహస్థ జీవితం దీవించబడాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో వత్సవాయి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వడ్లమూడి రాంబాబు, చిట్టూరి రమేష్, గుత్తా భద్రయ్య, చెన్న బాలకృష్ణ, కనతాల రామకృష్ణ, దొడ్డ గోపాలరావు, గొలుసు లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఆర్ రమేష్ యాదవ్ పై జరిగిన దాడిని ఖండించిన బీసీ సెల్ నేత బత్తుల రామారావు......

**పెనుగంచిప్రోలు, ఆగస్టు 6( వార్త ప్రభ)** కడప జిల్లా పులివెందుల నియోజకవర్గం లోని నల్లగొండువారిపల్లె గ్రామంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు గౌరవ ఎమ్మెల్సీ రమేష్ యాదవ్ పై జరిగిన దాడిని



తీవ్రంగా ఖండించిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్తుల రామారావు తీవ్రంగా ఖండించారు.,ఈ సందర్భంగా జగ్గయ్యపేట నియోజకవర్గం పెనుగంచిప్రోలు లోని వారి నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పులివెందులలో ప్రజాస్వామ్యాన్ని కూటమి సర్కార్ పట్టపగలే ఖునీ చేసిందని ప్రభుత్వ అండతో రెచ్చిపోయిన టీడీపీ గుండాలు చివరకి బీసీ నాయకుడు అని చూడకుండా ఎమ్మెల్సీ రమేష్ యాదవ్ పై దాడికి దిగడం దారుణం అన్నారు, ఒక బీసీ శాసన మండలి సభ్యుడు అంటే ఎందుకు అంత చులకన అని ప్రశ్నించారు,కనీస భద్రత కూడా కల్పించకుండా దాడికి పురిగొల్పటం బాధాకరం అని అన్నారు,ఉప ఎన్నికల నేపథ్యంలో భయానక వాతావరణం సృష్టించేందుకు పులివెందులలో కుట్రపూరితంగా దాడికి పాల్పడిన వారిపై రాష్ట్ర ఎన్నికల కమిషన్ తక్షణం చర్యలు తీసుకోవాలని బత్తుల డిమాండ్ చేశారు,ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సెల్ ఉపాధ్యక్షులు చేని రాంబాబు గ్రామ పార్టీ అధ్యక్షులు గుడిమెట్ల శంకర్ తదితరులు పాల్గొన్నారు...

## తల్లిపాలు బిడ్డకు వరం

### అవగాహన ర్యాలీ మల్లికార్జున కాలనీలో నిర్వహణ



**రాజాం, ఆగస్టు 6 , ( వార్త ప్రభ ప్రతినిధి ):**ప్రపంచ తల్లిపాలు వారోత్సవాల సందర్భంగా రాజాం మండలంలోని లచ్చయ్యపేట సచివాలయం పరిధిలోని మల్లికార్జున కాలనీలో అంగన్వాడి కేంద్రం ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. తల్లిపాలు శిశువుల ఆరోగ్యానికి, మానసిక వికాసానికి ఎంతో ముఖ్యమైనవని రాజాం సెక్టార్ సూపర్వైజర్ ప్రసన్న పేర్కొన్నారు. తల్లిపాల తాగిన శిశువులు వ్యాధినిరోధక శక్తి గలవారిగా ఎదుగుతారని వివరించారు.ర్యాలీలో అంగన్వాడి కార్యకర్తలు విజయ్ కుమారి, ఎం. శ్రీదేవి, రమాదేవి, ఆయాలు, గర్భిణీలు, బాలింతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శిశువుల మాతృపాలు వినియోగంపై పోస్టర్లు ప్రదర్శిస్తూ, ప్రజల్లో చైతన్యం కల్పించారు.

## పిఎసిఎస్ చైర్మన్ గా కోటగిరి మోహన్ బాబు



**ఆగిరిపల్లి ఆగస్టు 06( వార్తా ప్రభ** )నూజవీడు నియోజకవర్గం పరిధి ఆగిరిపల్లి మండలం ఈదర ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ గా కోటగిరి మోహన్ బాబు పేరును ప్రతిపాదించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర గృహ నిర్మాణ మరియు సమాచార శాఖ మంత్రి వర్యులు కొలుసు పార్థ సారధి కిహృదయపూర్వక ధన్యవాదములు తెలియజేశారు.ఈ నూతన బాధ్యతను అంకితభావంతో నిక్షపాతవంగా నిర్వహించి అందరికీ ఆదర్శంగా నిలుస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆగిరిపల్లి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు నక్కనబోయిన వేణు ,ఈదర గ్రామ సర్పంచ్ దొండ పాటి ఏసు పాదం ,గ్రామ టిడిపి పార్టీ అధ్యక్షుడు గరిసేపల్లి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## ఆర్ డబ్ల్యూఎస్ కాంట్రాక్టు కార్మికులతో అధికారుల చర్చలు సఫలం

### *పెండింగ్ వేతనాలు, ఎరియర్స్ చెల్లించేందుకు అంగీకారం*

### *మైలవరం నియోజకవర్గంలో 104 గ్రామాలకు తాగునీటి సరఫరా పునరుద్ధరణ*

**ఇబ్రహీంపట్నం, ఆగస్టు 06(వార్తా ప్రభ ప్రతినిధి):** ఒకవైపు జీతాల కోసం మూడు రోజుల నుంచి కాంట్రాక్టు కార్మికులు విధులు బహిష్కరించడం.. మరోవైపు తాగునీరు సరఫరా చేయాలని ఖాళీ బిందెలతో సీపీఎం రోడ్డెక్కడం... ఇంకోవైపు మున్సిపల్ కార్యాలయం వద్ద వైసీపీ ధర్నాకు దిగడంతో పట్టణంలో తాగునీటి సమస్య ఒక్కసారిగా వేడెక్కింది. స్పందించిన ఆర్ డబ్ల్యూఎస్ అధికారులు, కాంట్రాక్టర్ దిగి వచ్చి కార్మికులు, యూనియన్ నాయకులతో చర్చలు జరిపారు. పెండింగ్ వేతనాలు, ఎరియర్స్ చెల్లించేలా స్పష్టమైన హామీ ఇచ్చారు. దీంతో మెరుపు సమ్మె విరమించిన కార్మికులు విధుల్లో చేరారు. గత ఆరు రోజుల నుంచి తాగునీటి కోసం అల్లాడిన మైలవరం నియోజకవర్గంలోని 104 గ్రామాలకు బుధవారం మధ్యాహ్నం నుంచి వరుసగా తాగునీటి సరఫరా ప్రారంభించారు. దీంతో అటు కార్మికులకు, ఇటు ప్రజలకు ఉపశమనం లభించింది.



# ఉమ్మడి ఆస్తి స్వాధీనానికి దౌర్జన్యం

### భార్యను దుర్భాషలాడిన వారిపై చర్యలు తీసుకోండి

### పిచ్చిక జగదీష్ ఆగ్రహం



**పెడన ఆగస్టు 6 ,(వార్త ప్రభ ప్రతినిధి ):** తాను లేని సమయంలో తన ఇంటిపై దౌర్జన్యానికి దిగడమే కాకుండా తన భార్య పట్ల అమానుషంగా వ్యవహరించిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రముఖుడు పిచ్చిక జగదీష్ డిమాండ్ చేశారు. పట్టణంలో స్థానిక ఒకటో వార్డు లో నివాసం ఉంటున్నామని తాను లేని సమయంలో కొంతమంది ప్రైవేటు వ్యక్తులు తన తల్లిదండ్రుల స్వార్జితమైన స్థిరాస్తిని స్వాధీనం చేసుకోవడానికి వచ్చి తన ఇంటి తాళాలను పగలగొడుతూ ఉండగా అడ్డుపడిన తన భార్యను దుర్భాషలు ఆడారని వారిపై వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని జగదీష్ పోలీస్ లను కోరారు . ఈ మేరకు ఆయన బుధవారం బ్రహ్మపురంలోని తన నివాసంలో పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జగదీష్ పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ తన తల్లితండ్రుల స్థిరాస్తిని తన సోదరుడైన పిచ్చిక సతీష్ కు వ్యాపార నిమిత్తం బ్యాంకు నుండి లోన్ పొందుతాను అంటే తన సిరాస్తి ఒప్పంద పత్రాలు వ్రాసుకుని ఇచ్చామని దీంతో అతను ఒక ప్రైవేటు వ్యక్తి కి 20 లక్షల రూపాయలకు నూటికి మూడు రూపాయల వడ్డీ చొప్పున పసుపులేటి శ్రీనివాస్ అనే వ్యక్తి వద్ద తీసుకున్నాడని అంతేగాక ఆ స్థలాన్ని సేల్ డీడ్ వారి పేరున చేశాడని విషయం తెలిసిన వెంటనే తన హక్కుల తో న్యాయస్థానాన్ని ఆశ్రయించానని తెలిపారు. అయితే మంగళవారం సాయంత్రం కొంతమంది వ్యక్తులు సుమారు పదిమంది తాను ఇంటివద్ద లేని సమయంలో చూసి తమ కాంపౌండ్ లో వచ్చి స్థిరాస్తి ఇంటి తాళాలను పగలగొట్టబోయారని ఇదేమని ప్రశ్నించిన తన భార్యను దుర్భాషలాడారని తన భార్య దుర్గా ప్రశాంతి ఫోను ద్వారా తనకు సమాచారం అందించడంతో హుటాహుటిగా వచ్చి పెడన స్థానిక పోలీసులకు సమాచారం ఇచ్చానని అన్నారు. సమాచారం అందుకున్న పెడన ఎస్సై సత్యనారాయణ వెంటనే వచ్చి అక్కడ ఉన్న వ్యక్తులను పంపించి వేశారని ఏవైనా ఉంటే కోర్టులో తేల్చుకోవాలని చెబుతూ తమను కాపాడారని పేర్కొన్నారు. అయితే తాను లేని సమయంలో మహిళపై దౌర్జన్యం చేయబోయిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని స్థానిక మున్సిపల్ చైర్పర్సన్ను జిల్లా పరిషత్ చైర్పర్సన్ ను కోరడమే కాకుండా మహిళా మండలి వారిని కూడా సంప్రదిస్తామని చెబుతూ అవసరమైతే హోమ్ మినిస్టర్ ని కూడా కలుస్తానన్నారు.

# శ్రీరామ ప్రాథమిక సహకార సంఘం డైరెక్టర్ గా కే బద్రీనాథ్ నియామకం



**విస్సన్నపేట ఆగస్టు 6 ,(వార్త ప్రభ ప్రతినిధి ):** స్థానిక మండల కేంద్రంలో శ్రీరామ ప్రాథమిక సహకార సంఘం డైరెక్టర్ గా కంభంపాటి బద్రీనాథ్ నియామకం కావడంతో ఆర్యవైశ్య ప్రముఖులు వైభవ్ జ్యుయలరీ మార్ట్ అధినేత తిరువూరు ఎఎంసి వైస్ చైర్మన్ కుక్కడపు వెంకట నాగేశ్వరరావు, పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు అనుమోలు శివ బాజీ కుక్కడపు శ్రీనివాస్, ఎన్ ఎన్ వి గిరిధర్, మాజీ సర్పంచ్ కె ప్రసాద్ రావు, జి ఎన్ ఎన్ హనుమంతరావు,గోళ్ళ వెంకట గురునాథరావు, వంకదారు ప్రభాకరరావు, నాగు బండి విశ్వనాధరావు, కంభంపాటి శ్రీనివాస్, యశోద ప్రసాదరావు, వంకదారు ప్రసాద్, గోళ్ళ జగదీష్, జి కోటేశ్వరరావు, చిట్లూరి మంగళాద్రి, నాగు బండి రమేష్ గంధం కృష్ణ ప్రసాద్ కే హనుమాన్( లడ్డు) వెంకటరత్నం తదితరులు అభినందనలు తెలియజేశారు.

# శ్రీ దక్షణ ముఖ ఆంజనేయస్వామి దేవాలయంలో ఎమ్మెల్యే గాంధీ ప్రత్యేక పూజలు



**శేరిలింగంపల్లి,ఆగష్టు 6 (వార్తాప్రభ):** కొండాపూర్ డివిజన్ పరిధిలోని ప్రేమ్ నగర్ బి బ్లాక్ కాలనీ లో గల శ్రీ దక్షిణా ముఖ అభయాంజనేయ స్వామి దేవాలయం కు నూతనంగా చేపట్టబోయే స్లాబ్ నిర్మాణము పనులకు భూమి పూజ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని శంకుస్థాపన చేసిన పిఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ. ఈ సందర్భంగా పిఏసీ చైర్మన్ గాంధీ మాట్లాడుతూ దక్షిణా ముఖ అభయాంజనేయ స్వామి దేవాలయం కు నూతనంగా చేపట్టబోయే స్లాబ్ నిర్మాణము పనులకు భూమి పూజ చేసుకోవడం చాలా సంతోషకరమైన విషయం అని,దేవాలయం లో భక్తులకు అన్ని వసతులు ఏర్పాటు చేయడం అభినందనియం అని,స్లాబ్ నిర్మాణము పనులు త్వరితగతిన పూర్తి చేసి అందుబాటులో కి తీసుకురావాలని,నాణ్యత ప్రమాణాల తో చేపట్టాలని ఆలయ కమిటీ సభ్యులకు తెలిచేశారు. ఆలయ అభివృద్ధి లో నా వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలో ఉంటాయి అని మీకు అన్ని విధాలుగా అండగా ఉంటానని పిఏసీ చైర్మన్ గాంధీ తెలియచేసారు. ఈ కార్యక్రమంలో నాయకులు,ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# సమాజానికి ఉపయోగపడే విధంగా ప్రతి విద్యార్థి చదువుతోపాటు సేవా దృక్పథాన్ని పెంపొందించుకోవాలి

### ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)



**జగ్గయ్యపేట ఆగష్టు 6 (వార్తప్రభ)** పట్టణానికి చెందిన వేముల అనిత కుమార్తె రితిక స్వరాజ్ గుండా అమెరికా లో ప్లస్ 2 చదువుతూ సి.ఈ.ఓ ఫౌండర్ సి.ఏ.ఆర్.ఈ.ఎస్ ఫౌండేషన్ దేషన్ గా వున్నారు. అమెరికా లో ఎలిమెంటరీ స్కూల్స్ కు వాటర్ ,స్నాక్స్ డొనేట్ చేస్తూవుంటారు . 250 మంది హోమిలీస్ పీపుల్ కు మీల్స్ అందినస్తూ అనేక సేవా కార్యక్రమాలు చేస్తూవుంటారు. వారి ఫౌండషన్ ద్వారా జగ్గయ్యపేట పట్టణంలో జడ్పీహెచ్ గర్ల్స్ స్కూల్ కు 18,500 రూపాయలు విలువ చేసే ఇన్వెర్టర్, 9,500 వాటర్ డిస్పెన్సర్, 12,600 ల విలువ చేసే 6 టీచర్ టాబ్లెట్స్ , టోటల్ 40,600 బహుకరించారు. సందర్భంగా బుధవారం జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య చేతుల మీదుగా స్కూలు యాజమాన్యానికి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య మాట్లాడుతూసేవ చేయాలన్న మనసు వయసుతో సంబంధం లేకుండా ఉండాలి. చిన్న వయసులోనే అమెరికాలో చదువుకుంటూ సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాలు చేపడుతున్న రితిక స్వరాజ్ సేవా తత్వం అందరికీ ఆదర్శనీయమైంది. స్వదేశాన్ని మరువకుండా, తన స్వగ్రామానికి, పాఠశాలకు ఉపయోగపడే విధంగా విరాళాలు అందించడం నిజంగా గొప్ప విషయం. ఈ విధమైన సేవా కార్యక్రమాలు మరింత మంది యువతలో స్ఫూర్తిని కలిగిస్తాయి. సమాజానికి ఉపయోగపడే విధంగా ప్రతి విద్యార్థి చదువుతో పాటు సేవా దృక్పథాన్ని పెంపొందించుకోవాలిఅని అన్నారు. అలాగే విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూమీకు లభిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని కష్టపడి చదివి మంచి స్థానాలను సంపాదించుకోవాలి. రితిక లాంటి వారు సమాజం కోసం ఎలా ఆలోచిస్తున్నారో మీరు కూడా ఆ దిశగా ముందుకు సాగాలి. కేవలం చదువులోనే కాకుండా, మానవత్వం, సేవా భావం కలిగిన వారిగా ఎదగాలి. ఈ పాఠశాలకు అందించిన సహకారం విద్యార్థులకు మంచి ఉత్సాహాన్ని కలిగిస్తుందని అని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ ఎం కె. హేమా మాధవి,చంద్రశేఖర్, కావేటి కృష్ణ, మార్తి అచ్చయ్య,కావేటి కోటి,గోపి తదితరులు పాల్గొన్నారు

# విజయవాడలో పలు వర్తక, వాణిజ్య అసోసియేషన్ ప్రతినిధులతో వి ఎమ్ సి చీఫ్ మెడికల్ ఆఫీసర్ సమావేశం



**విజయవాడ పశ్చిమ ఆగస్టు 6 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ నగరపాలక సంస్థ నూతన బిల్డింగ్ మీటింగ్ హాల్ నందు కమీషనర్ ధ్యానచంద్ర హెచ్ యం ఆదేశాలు ప్రకారము చీఫ్ మెడికల్ ఆఫీసర్ ఆఫ్ హెల్త్ డాక్టర్ కె. అర్జునరావు , నగరంలో గల వివిధ రకాలైన రెసిడెన్షియల్ పేరు అసోసియేషన్లు, హెూటల్సు, స్కూల్స్, హాస్పిటల్స్, రైతు బజార్లు, కూరగాయల మార్కెట్లు, చికెన్ మటన్ స్టాల్స్, వివిధ రకమైన అసోసియేషన్ వారిచే సమావేశం నిర్వహించారు. ఈ మీటింగ్ లో చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కె. అర్జునరావు మాట్లాడుతూ ముఖ్యంగా రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ వారు వారి కాలనీస్ ని 50% కాంట్రిబ్యూషన్ కాలనీగా ఏర్పాటు చేసుకోవాలని దాని వలన ఆ కాలనీకు ఆ కాలనీకు అవసరమగు పారిశుద్ధ్య వర్కర్లు జీతం 50% విజయవాడ నగరపాలక సంస్థ వారు మరియు సంబంధించిన కాలనీ వారు చెల్లించి విధముగా ఎం ఓ యు చేసుకొనవలెనని, ప్రస్తుతం నగరంలో ఈ రకముగా నాలుగు కాలనీలు ఏర్పాటు చేసుకున్నవి అని, మిగతా కాలనీ వారు కూడా అదే విధముగా ఏర్పాటు చేసుకోనగలరని, ప్రస్తుతము ఉన్న 50% కాలనీ వారికి ప్రతి నెల 5వ తారీఖు లోపు వారి వర్కర్ల యొక్క నెలసరి జీతములు అందజేయబడుతున్నయని, ఈ సందర్భముగా ఆ కాలనీ ప్రెసిడెంట్ సెక్రటరీ వారు తెలియపరిచినారు. నగరంలో ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్మెంట్ రూల్స్ 2016 ప్రకారము 2022లో ఇచ్చిన అమెండ్మెంట్స్ ప్రకారము ప్రతి వ్యాపార సంస్థ వారు ప్రజలు కూడా అమలు చేయాలని దానిలో భాగంగా 120 మైక్రాల కన్నా తక్కువ పరిమాణం గల సింగిల్ యూజ్డ్ ప్లాస్టిక్ వాడకం మరియు అమ్మకం నిషేధం చేయవలెనని గత నెల 25 జూలై 2025 నుండి ఆగస్టు 6, 2025 వరకు వరకు నగరంలో పది ప్రత్యేక బృందాలు ప్లాస్టిక్ నిషేధం అమలుపై ప్రతిరోజు తనిఖీలు జరిపి 1371.68కేజీల సింగిల్ యూస్డ్ ప్లాస్టిక్ ను సీజు చేసి,రూ. 7,41,600 జరిమాన వసూలు చేసి15 ఆగస్టు 2025 నాటికి నగరంలో ప్లాస్టిక్ పూర్తిగా నిషేధించాలని వాటి స్థానంలో అనుమతి ఉన్న బయో డి గ్రేడబుల్ కవర్లు, పేపర్బ్యాగ్లు, క్లాత్ బ్యాగ్లు, జ్యూట్బ్యాగ్లుదానికి అనుగుణంగా ఉన్న వాటిని వినియోగించాలని సమావేశానికి హాజరైన అన్ని రకాలైన గార్బేజ్ బల్కవేస్ట్ జనరేటర్స్ వారికి తెలియపరిచారు. ఈ సమావేశంలో సుమారుగా 102 మంది పాల్గొన్నారు వారిలో 15 మంది మాట్లాడుతూ త్వరలో వారి అసోసియేషన్స్ కూడా 50% కాంట్రిబ్యూషన్ కాలనీగా రూపాంతరం చెందుతారని, ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్మెంట్ రూల్స్ ని విధిగా పాటిస్తామని మరియు వారి షాపుల నుండి వచ్చు చెత్తను సెగ్రిగేట్ చేసి ఇవ్వగలమని, ఈ విధంగా సమావేశం ఏర్పాటు చేసి ఈ కార్యక్రమాల అమలులో తమందరిని కూడా భాగస్వామ్యులను చేసి వారి ద్వారా స్వచ్ఛ సర్వేక్షన్ నందు ప్రస్తుతము పొందిన 7 స్టార్ గార్బేజ్ ఫ్రీ సిటీ మాత్రమే కాకుండా విజయవాడ నగరం స్వచ్ఛత సూపర్ లీగ్ నందు చేరటం వారందరికీ కూడా ఎంతో ఆనందదాయకంగా ఉందని నగరపాలక సంస్థ ప్రజారోగ్య శాఖ వారు తీసుకుంటున్న చర్యలు చాలా బాగుంటున్నాయి అని తెలిపినారు. అదేవిధంగా అచ్చట పాల్గొన్న అన్ని అసోసియేషన్ వారు విజయవాడ నగరపాలక సంస్థ ప్రజారోగ్య శాఖ వారితో కలసి అన్ని కార్యక్రమాలు ముందుకు తీసుకు వెళ్ళటానికి మా వంతు సహాయ సహకారాలు అందిస్తామని తెలిపినారు. ఈ సమావేశములో అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్లు డాక్టర్ అన్నపూర్ణ, డాక్టర్ బాబు శ్రీనివాస్, డాక్టర్ గోపాలకృష్ణ నాయక్, వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ బి. సోమశేఖర్ రెడ్డి , బయాలజిస్ట్ వి. కామేశ్వరరావు, , సానిటరీ సూపర్వైజర్లు, ఇన్స్పెక్టర్లు పాల్గొన్నారు.



# బిడ్డకు తల్లిపాలు అమృతం.

### ప్రపంచ తల్లిపాల వారోత్సవాలువిజయవతం చేయండి.

### ఫార్మా,పలువురి సేవలు అభినందనీయం.

### ఎంఎల్ప సంధ్యారాణి.



**విశాఖపట్నం..ఆగస్టు 6 ,( వార్త ప్రభ ప్రతినిధి ):** ప్రపంచతల్లిపాల వారోత్సవాలను విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలని, ఈ వారోత్సవాలపై ప్రజలను చైతన్యం కలిగించే విధంగా అధికారులు, ప్రజా ప్రతినిధులు,స్వచ్ఛంద సంస్థలు పెద్ద ఎత్తున కృషి చేయాలని,బిడ్డకు తల్లిపాలు అమృతం వంటివని ఎంఎల్ఏ సంధ్యారాణి తెలిపారు..తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా ఈ నెల (ఆగస్టు 1–7)లో, లీ ఫార్మా, లీ హెల్త్ డొమైన్ మరియు దీక్ష మహిళా సొసైటీ సంయుక్తంగా గర్భిణీ మరియు పాలిచ్చే మహిళల కోసం ఒక ప్రత్యేక అవగాహన సదస్సును నిర్వహించాయి. ఈ కార్యక్రమంలో తల్లిపాల ప్రాముఖ్యత, పాల ఉత్పత్తిని ఎలా పెంచాలి, మరియు సరైన పోషకాహారం తీసుకోవడంపై నిపుణులు మహిళలకు ఆచరణాత్మక సలహాలు అందించారు. సదస్సులో గర్భిణీ మరియు పాలిచ్చే తల్లులకు ఉచితంగా హిమోగ్లోబిన్ పరీక్షలు నిర్వహించడం. అనంతరం వారి ఆరోగ్యానికి తోడ్పడేందుకు పోషకాహార కిట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో , లీ ఫార్మా డైరెక్టర్ లీలా రాణి మాట్లాడుతూ బిడ్డకు తల్లి పాలు మొదటి టీకా అని,ప్రతి తల్లి తల్లిపాల ప్రాముఖ్యతను తెలుసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జయలక్ష్మి , సరోజిని , శాంతి వంటి పలువురు ప్రముఖులు హాజరయ్యారు. ఈ నాయకుల భాగస్వామ్యం తల్లీబిడ్డల ఆరోగ్యానికి ఉన్న సామూహిక నిబద్ధతను తెలియజేసింది.



# మంచినీరు ఇవ్వలేని ప్రభుత్వం మంచిదా?



**ఇబ్రహీంపట్నం, ఆగస్టు 06 (వార్తా ప్రభ ప్రతినిధి):** గత ఆరు రోజుల నుంచి ప్రజలకు మంచినీరు సరఫరా చేయలేని ప్రభుత్వం మంచిదెలా? అవుతుందని వైసీపీ ఫ్లోర్ లీడర్ గుంజ శ్రీనివాసు ప్రశ్నించారు. కొండపల్లి పట్టణ ప్రజలకు తాగునీరు అందించాలని కోరుతూ మున్సిపల్ కార్యాలయం వద్ద బుధవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంచినీళ్లు ఇవ్వలేని ప్రభుత్వం సుపరిపాలన అంటూ ఇంటింటికీ తిరగడం సిగ్గు చేటన్నారు. ప్రజల వద్దకు వస్తున్న టీడీపీ నాయకులను నీటి కోసం ప్రజలు నిలదీయాలన్నారు. కార్యక్రమంలో వైసీపీ కౌన్సిలర్లు బాడిశ నాగరాజ కుమారి, మోటూరి అరుణ, షీనా బేగం, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇంటికి ఇంటికి సంక్షేమం-అభివృద్ధి ప్రభుత్వ ధ్యేయం



**ఇబ్రహీంపట్నం, జూలై 30(వార్తా ప్రభ ప్రతినిధి):** కొండపల్లి మున్సిపాలిటీ పరిధిలోని వ డివిజన్ లో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం లో పాల్గొన్నారు కొండపల్లి మున్సిపల్ చైర్మన్ చెన్నుబోయిన చిట్టిబాబు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం చేపట్టిన సంక్షేమం అభివృద్ధి అందజేయాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లక్ష్యమని తెలిపారు. ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజలకు వివరించి వారి యొక్క అభిప్రాయాలను తెలుసుకున్నారు. రాష్ట్రంలో సూపర్ సిక్స్ పథకాలు జెట్ స్పీడ్ లో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నాయకత్వంలో అమలు జరుగుతున్నాయని, ప్రతి ఇంటికి వెళ్లి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేపట్టిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను తెలియపరిచారు. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభం కానుందని, త్వరలో మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు ప్రారంభమవుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మైలవరం నియోజవర్గం పరిశీలికులు దారునాయక్, పులి దాసు,స్థానిక పార్టీ నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పిట్టు కోటిరెడ్డిపాలెం లో ఘనంగా ప్రారంభమయిన టీటీడీ ధార్మిక కార్యక్రమాలు:



**చెరుకుపల్లి మండలం ఆగస్టు 6 :(వార్తా ప్రభ ప్రతినిధి)** తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి గుంటూరు జిల్లా శాఖ ఆధ్వర్యంలో చెరుకుపల్లి మండలం పిట్టు కోటిరెడ్డిపాలెం గ్రామంలో శ్రీ కోదండ రామాలయంలో నాలుగు రోజులు పాటు 5 తేదీ మంగళవారం నుంచి 8 తేదీ శుక్రవారం వరకు ధార్మిక కార్యక్రమాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమంలో టీటీడీ ఉపన్యాసకులు మరదాప కోటేశ్వరరావు మాట్లాడుతూ రాముడు రామాయణం మన మన జీవితంలో భాగమయ్యాయి అందుకే గ్రామ గ్రామాన రామాలయాలు నిర్మాణం చేసుకుని రాముని జీవితం ఆదర్శం చేసుకున్నామన్నారు. జిల్లా దేవాలయాల ప్రముఖ్ పొన్నపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ నాలుగు రోజులు సాయంత్రం 6 గంటల 30 నిమిషాల నుండి ఉపన్యాస కార్యక్రమాలు భజన సంకీర్తనలు కుంకుమార్చన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. గ్రామీణ ప్రాంతాల్లో ధార్మిక చైతన్యం కలగజేయడం కోసం టిటిడి ధార్మిక కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలియజేశారు ఈ కార్యక్రమంలో జిల్లా ధర్మ ప్రచారక్ జంజనం హేమశంకరరావు, చీరాల కుమారస్వామి రెడ్డి, వీరాస్వామి రెడ్డి, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# మాట్లం గ్రామంలో వివాహిత ఆత్మహత్య...



**కృత్తివెన్ను ఆగస్టు 6 ,(వార్త ప్రభ ప్రతినిధి ):** కృత్తివెన్ను మండలం మాట్లం గ్రామంలో మూడు సంవత్సరాల వివాహిత ఆత్మహత్యకు పాల్పడింది. కృత్తివెన్ను మండలం మాట్లం గ్రామానికి చెందిన ఒడుగు స్వాతి ని మూడు సంవత్సరాల క్రితం కృత్తివెన్ను పల్లిపాలెం గ్రామానికి చెందిన ఒడుగు కుమారస్వామికి ఇచ్చి వివాహం చేసినట్లు, ఆమెకు పిల్లలు పుట్టడం లేదని భర్త అతని కుటుంబ సభ్యులు వేధించటం వలన మృతురాలు పుట్టింటికి వెళ్లిపోయింది. గత రెండు నెలల నుంచి మృతురాలు ఆమె భర్త మాట్లం గ్రామంలోని నివాసం ఉంటున్నారు. ఆగస్టు 5 వ తేదీన భార్య భర్తలు గొడవ పడగా మృతురాలు చీరతో ఉరి వేసుకుని మరణించినట్లు ఆమె అక్క ఇచ్చిన ఫిర్యాదు మేరకు కృత్తివెన్ను పోలీస్ స్టేషన్ ఎస్ఐ ఏ.పైడి బాబు కేసు నమోదు చేశారు. బందరు రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కే. నాగేంద్రప్రసాద్ దర్యాప్తు ప్రారంభించారు. కృత్తివెన్ను తహసిల్దార్ సమక్షంలో శవ పంచనామా నిర్వహించరు

# ప్రభుత్వ పథకాల అమలులో ఉద్యోగుల పాత్ర కీలకం : ఎమ్మెల్యే రాము

● మున్సిపల్ ఉద్యోగులు & సచివాలయ కార్యదర్శులతో సమావేశమైన ఎమ్మెల్యే వెనిగండ్ల రాము.. ● ఉద్యోగుల ఇబ్బందులు నావిగా భావించి పరిష్కరిస్తా.. అవగాహన లేమితో చేసే పనికిమాలిన విమర్శలకు స్పందించను..






**గుడివాడ,ఆగష్టు 6 (వార్తాప్రభ) :** గుడివాడ అంటే నాకు ఎనలేని మమకారమని, ఈ ప్రాంత అభివృద్ధి కోసం ఎంతవరకైనా వెళతానని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. ప్రజా సమస్యలు మరియు ప్రభుత్వ పథకాలు అమలుపై పురపాలక సంఘ ఉద్యోగులు మరియు సచివాలయ కార్యదర్శిలతో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము సత్యనారాయణపురంలోని ఐఎంఏ హాల్లో బుధవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉద్యోగుల సమస్యలు, పథకాల అమలులో తలెత్తుతున్న ఇబ్బందులను ఎమ్మెల్యే రాము అడిగి తెలుసుకున్నారు. సమావేశంలో ఉద్యోగులు చెప్పిన సమస్యలను పరిష్కరించాలని కమిషనర్ సింహాద్రి మనోహర్ కు ఎమ్మెల్యే రాము సూచించారు.సమావేశంలో సచివాలయ కార్యదర్శులకు ఎమ్మెల్యే రాము పలు సూచనలు చేశారు. ముఖ్యంగా ప్రభుత్వ పాలసీలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. అనంతరం ఆయన ఉద్యోగుల ఉద్దేశించి మాట్లాడుతూ ప్రజల సమస్యలను మరింత పారదర్శకంగా పరిష్కరించేందుకే ఈ సమావేశాన్ని నిర్వహించినట్లు ఎమ్మెల్యే రాము పేర్కొన్నారు. గుడివాడ నియోజకవర్గంలో ఉద్యోగుల ఇబ్బందులను నావిగా భావించి వాటిని పరిష్కరిస్తానన్నారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాలు ప్రజలకు చేరువ కావడంలో ఉద్యోగుల పాత్ర కీలకమన్నారు. నాతో సహా అందరం జవాబుదారీతనంతో ప్రజల మంచి కోసం పనిచేయాలని, వ్యవస్థలు సరిగా పని చెయ్యక పోతే ఆ ప్రభావం ప్రభుత్వంపై పడుతుందన్నారు. శాఖల వ్యత్యాసం చూడకుండా ఉద్యోగులందరూ సమన్వయంతో పనిచేస్తూ ప్రజల సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యే రాము సూచించారు. అవగాహన లేమితో కొందరు పనిగట్టుకుని చేసే పనికిమాలిన విమర్శలను నేను స్పందించనని, నియోజకవర్గంలోని ఉద్యోగ వర్గాలకు నా సంపూర్ణ సహకారం ఉంటుందని సమావేశంలో ఎమ్మెల్యే రాము స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఏపీ స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మన్ రావి వెంకటేశ్వరరావు, గుడివాడ జనసేన ఇన్చార్జి బూరగడ్డ శ్రీకాంత్, ఏపీ గౌడ కార్పొరేషన్ ఛైర్మన్ వీరంకి గురుమూర్తి, మున్సిపల్ కమిషనర్ సింహాద్రి మనోహర్, అసిస్టెంట్ కమిషనర్ శ్రీనివాస్, ఎం.ఈ. ప్రసాద్, పురపాలక సంఘ ఉద్యోగులు, పట్టణ పరిధిలోని సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

# పీ4లో మేము సైతం..

- మార్గదర్శిగా ముందుకొచ్చిన అమరావతి ఐ హాస్పిటల్



**విజయవాడ,ఆగష్టు 6 (వార్తాప్రభ) :** పేదరిక నిర్మూలనకు రాష్ట్ర ప్రభుత్వం వినూత్నంగా అమలుచేస్తున్న పీ4 కార్యక్రమంలో మేము సైతం అంటూ వ్యక్తిగతంగా కొందరు.. సంస్థలు పరంగా మరికొందరు స్వచ్ఛందంగా ముందుకొస్తున్నారు. తాజాగా బంగారు కుటుంబాలకు మార్గదర్శిగా నిలిచి.. వారి జీవితాల్లో వెలుగులు నింపేందుకు శాయశక్తులా కృషిచేస్తామంటూ నగరంలోని పుష్పా సెంటర్‌లోగల అమరావతి ఐ హాస్పిటల్ ముందుకొచ్చింది. ఈ మేరకు ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్ డా. శైలజ కేతినేని కలెక్టరేట్‌లో కలెక్టర్ డా. జి.లక్ష్మీశను కలిసి ప్రతిజ్ఞా పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ గౌరవ ముఖ్యమంత్రివర్యులు పిలుపునకు స్పందించి ప్రతిరోజూ వ్యక్తులు, సంస్థలు కలెక్టరేట్‌ను సందర్శించి.. పీ4లో భాగస్వాములవుతామని ముందుకొస్తున్నారని, పేదలను ఆదుకునేందుకు మానవత్వంతో ముందుకొస్తున్న ప్రతిఒక్కరికీ అభినందనలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. మార్గదర్శిగా అందించే చేయూతతో ఓ పేద కుటుంబం ఉన్నతంగా ఎదిగితే అప్పుడు కలిగే ఆనందం వెలకట్టలేనిదని భావించి ముందుకొచ్చిన అమరావతి ఐ హాస్పిటల్ యాజమాన్యానికి ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు పేర్కొన్నారు. ఇప్పటికే ఈ ఆసుపత్రి పేదలకు ఉచితంగా కంటి వైద్య సేవలను అందిస్తోందని.. ఇప్పుడు మరో అడుగు ముందుకేసి పీ4లో భాగం కావడం ఆనందం కలిగిస్తోందని కలెక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు. కార్యక్రమంలో అమరావతి ఐ హాస్పిటల్ బ్రాంచ్ హెడ్ పి.కోటిరత్నం పాల్గొన్నారు.

# రైతు బజార్ తనిఖీ చేసిన జిల్లా మార్కెటింగ్ శాఖ జిల్లా సహాయ అధికారి రాజబాబు

**తిరువూరు,ఆగష్టు 6 (వార్తాప్రభ) :** పట్టణంలో ఉన్న రైతు బజార్ ని తనిఖీ చేసిన జిల్లా సహాయ మార్కెటింగ్ శాఖ అధికారి బి రాజబాబు రైతు బజార్లో వినియోగదారులను పలకరిస్తూ కూరగాయ రేట్లు అధిక రేట్లు విక్రయిస్తున్నారా లేదా బోర్డు రేటుకే అమ్ముతున్నారంటూ వినియోగదారులను అడిగి తెలుసుకున్నారు ప్రజల కోసం ఏర్పాటుచేసిన మంచినీటి ఆర్వో ప్లాంట్ పరిశీలించారు చుట్టూ



దుకాణాలు పరిశీలిస్తూ బోర్డు రేటుకే వినియోగదారులకు కూరగాయలు విక్రయించాలని ఎవరైనా అధిక రేట్లు విక్రయిస్తే షాపు లైసెన్స్ రద్దుచేసి చర్యలు తీసుకుంటామని దుకాణదారులను హెచ్చరించారు రైతు బజారు లోపల పరిశుభ్రంగా ఉంచాలని రైతు బజార్ స్టేట్ అధికారి చిట్టిబాబును హెచ్చరించారు

# రండి.. టీ తాగుతూ మాట్లాడుకుందాం..



**గుడివాడ,ఆగష్టు 6 (వార్తాప్రభ) :** ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం రాష్ట్ర మరియు జిల్లా నాయకత్వం వారి పిలుపుమేరకు ఉద్యోగుల సమస్యలపై "రండి టీ తాగుతూ మాట్లాడుకుందాం" అనే కార్యక్రమమును మంగళవారం సాయంత్రం స్థానిక ఖజానా కార్యాలయం వద్ద ఏపీజీఈఏ గుడివాడ యూనిట్ అధ్యక్షులు దుర్గేష్, కార్యదర్శి రాజేష్, అసోసియేట్ అధ్యక్షులు జోజి, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎం సి హెచ్ శ్రీనివాసన్, జాయింట్ సెక్రెటరీలు రాధాకృష్ణ, రాజు మరియు ఇతర సభ్యులతో నిర్వహించడం జరిగింది.

# గుడివాడలో క్రైస్తవులకు త్వరితగతిన సమాధుల స్థలం ఏర్పాటు చేయండి

-ఎం.ఏల్.ఏ వెనిగండ్ల రాముకు వినతి పత్రము అందజేసిన ఎపి పిపిఎఫ్ గుడివాడ పాస్టర్స్ క్రైస్తవులు

**గుడివాడ,ఆగష్టు 6 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ పాస్టర్స్ ప్రేయర్ ఫెలోషిప్ గుడివాడ డివిజన్ పాస్టర్స్ ఆధ్వర్యంలో క్రైస్తవుల సమాధులకు స్థలం త్వరితగతిన ఏర్పాటు చేయవలసిందిగా నియోజకవర్గ ఎమ్మెల్యే వెనిగండ్లకు వినతి పత్రము అందజేసారు. నియోజకవర్గం ఉన్న క్రైస్తవులకు సమాధులలో స్థలం లేక మరణించిన వారిని పూడ్చి కొద్దిరోజులకే తీసేసి ఆదే స్థలంలో మరణించిన మరొక భౌతికాయాన్ని పెట్టడంతో క్రైస్తవులు చాల ఇబంది పడుతున్నారని, నాగవరప్పాడు కొన్ని గవర్నమెంట్ బరియల్ గ్రౌండ్స్ లోనికి కొంత మంది భౌతికాయాలను రానీయకుండా అడ్డుపడడంతో చాలమంది క్రైస్తవులు మనస్థాపము చెందుతున్నారు. ఈ సందర్భంగా ఎం.ఎల్. వెనిగండ్ల రాము మాట్లాడుతూ క్రైస్తవ సమాధుల స్థలం సమస్యను పరిష్కరిస్తాని సి.యం చంద్రబాబు నాయుడికి క్రైస్తవుల బరియల్ గ్రౌండ్స్ పై అవగాహన ఉందని త్వరలో ప్రభుత్వంతో మాట్లాడి గుడివాడ నియోజకవర్గంలో క్రైస్తవుల కొరకు 5 ఎకరాల సమాధుల స్థలాన్ని కేటాయించేటట్లు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ పాస్టర్స్ ప్రేయర్ ఫెలోషిప్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు బిషప్. డాక్టర్. అప్పికట్ల జాషువా, వ్యవస్థాపక అధ్యక్షులు బిషప్.



జి.శ్యాంబాబు, డాక్టర్ జి.ఏ.శేఖర్, కన్వీనర్ ఇ.రత్నకర్, గుడివాడ డివిజన్ అధ్యక్షులు బి.సునీల్ కుమార్, పాస్టర్.ఏలీషా, పాస్టర్.నాగభూషణం, పాస్టర్.యేహెజ్కేలు, కరుణకుమార్ పలువురు దైవ సేవకులు, క్రైస్తవ నాయకులు పాల్గొన్నారు.

# ప్రాణాలను కాపాడే సీపీఆర్.. ప్రతి ఒక్కరు నేర్చుకోవాలి..



**గుడివాడ,ఆగష్టు 6 (వార్తాప్రభ) :** సిపిఆర్ (కార్డియో పల్మనరీ రీససిటేషన్) ప్రథమ చికిత్సపై ప్రతివారు అవగాహన కలిగి ఉండాలని విజయవాడ రమేష్ హాస్పిటల్స్ క్రిటికల్ కేర్ హెచ్ ఓ డి డాక్టర్ ఎం ధర్నేంద్రకుమార్ పేర్కొన్నారు. రెండు దశాబ్దాల క్రితం వరకు గుండెపోటు 65 సంవత్సరంల వయసు పడి పైబడిన వారికి వచ్చేదని కరోనా వ్యాప్తి తర్వాత వయస్సు నిమిత్తం లేకుండా వస్తోందని ఆయన అన్నారు. ఈ క్రమంలో గుండెపోటుతో కింద పడిపోయిన వారికి సిపిఆర్ అనే కృత్రిమ శ్వాస అందించడం ద్వారా జీవితాన్ని అందించవచ్చని అన్నారు. రోటరీ క్లబ్ గుడివాడ ఆధ్వర్యంలో స్థానిక ఆదిత్య డిగ్రీ కాలేజీ విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన కల్పించారు. రబ్బర్ బొమ్మపై సిపిఆర్ ఎలా చేయాలో చూపించి చేయించారు. ఈ తరహా కార్యక్రమానికి ముందుకు వచ్చిన రోటరీ క్లబ్ వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో రోటరీ అధ్యక్ష, కార్యదర్శులు యలమంచిలి నాగేశ్వరరావు, గుళ్ళపల్లి కిరణ్ బాబు, అసిస్టెంట్ గవర్నర్ ముళ్ళపూడి రమణమూర్తి, ఫాస్ట్ ప్రెసిడెంట్ ఏ సుబ్రహ్మణ్యేశ్వర రావు, బలుసు శంకర్రావు, ఏజే ప్రసాద్, కొల్లి శ్రీనివాస్, కే శ్రీనివాస్, సాగిరాజు ఉదయ భాస్కర్ రాజు, బి జోగేశ్వరరావు, ఆదిత్య కాలేజీ ప్రిన్సిపాల్ సిహెచ్ రవీంద్రబాబు, వైస్ ప్రిన్సిపాల్ ఆలియా బేగం, ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ టీజేఎస్ చంద్ర, రమేష్ హాస్పిటల్స్ పిఆర్వో ఎం చంద్రశేఖర్ పలువురు సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీ కొండలమ్మ వారి దేవస్థానంలో హుండీ లెక్కింపు..



**గుడివాడ,ఆగష్టు 6 (వార్తాప్రభ) :** గుడ్లవల్లేరు మండలం, వేమవరం గ్రామములో వేంచేసియున్న శ్రీ కొండలమ్మ అమ్మవారి దేవస్థానంలోని హుండీలను మంగళవారం ఉదయం శ్రీమతి అరుణ, కార్యనిర్వహణాధికారి, గ్రేడ్-1, భోగిరెడ్డిపల్లి గ్రూప్ వారు సూపర్వైజర్, మచిలీపట్నం వారి పరివేక్షణలో శ్రీ అమ్మ వారి దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఆకుల కొండలరావు, గుడ్లవల్లేరు పోలీసు సిబ్బంది, వడ్లమన్నాడు ఇండియన్ బ్యాంక్ సిబ్బంది సమక్షమున తెరిచి లెక్కించగా మొత్తం 41 రోజులకు గాను నోట్లు ద్వారా రూ.16,16,601/-లు మరియు చిల్లర ద్వారా రూ.1,59,240-00/-లు వెరసి మొత్తము రూ.17,75,841/-లు మరియు అమ్మవారికి బంగారం అక్షరాల 27 గ్రాములు, వెండి 1 కేజీ 206 గ్రాముల వచ్చియున్నది. సదరు హుండీ లెక్కింపు కార్యక్రమములో దేవస్థానము సిబ్బంది, మచిలీపట్నం, వుయ్యూరు మరియు వేమవరం సేవా సమితి వారు మరియు వేమవరం గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# తల్లిపాలు నవజాత శిశువులకు వెలకట్టలేని సంపద-ఎంపీపీ లక్ష్మీ తిరుపతమ్మ

-జి.కొండూరులో ఘనంగా ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు







**జి.కొండూరు,ఆగష్టు 6 (వార్తాప్రభ) :** తల్లిపాలు నవజాత శిశువులకు వెలకట్టలేని సంపద అని ఎంపీపీ వేములకొండ లక్ష్మీ తిరుపతమ్మ అన్నారు.ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు కార్యక్రమంలో భాగంగా స్థానిక మండల పరిషత్ కమ్యూనిటీ భవనంలో ఐసిడిఎస్ మైలవరం ప్రాజెక్టు పరిధిలోని జి.కొండూరు, వెలగలేరు సెక్టార్ల సూపర్వైజర్లు డి.జోజి కటాక్షం, ఐ.అన్నమ్మ ఆధ్వర్యంలో గర్భవతులు, బాలింతలకు తల్లిపాలు ప్రాముఖ్యత గురించి అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సదస్సు కు ఎంపీపీ లక్ష్మీ తిరుపతమ్మ సిడిపిఓ కె.పుష్పలత, మండల తహశీల్దార్ చాట్ల వెంకటేశ్వర్లు, డాక్టర్ ప్రసన్నరాణి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీపీ లక్ష్మీ తిరుపతమ్మ మాట్లాడుతూ పిల్లల ఆరోగ్యం, మనుగడ, పోషణ, అభివృద్ధిలో తల్లిపాలే కీలకం అన్నారు.ఉరుకుల పరుగుల జీవితంతో కొందరు తల్లులకు పాలుపట్టే సమయం దొరకడంలేదన్నా రు.సిడిపిఓ పుష్పలత మాట్లాడుతూ తల్లిపాల విశిష్టత, ప్రాధాన్యం గురించి క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించేందుకు ఏటా ప్రపంచ తల్లిపాల వారోత్సవాలను నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు.ఈ వారోత్సవాలు ఆగష్టు 1వ తేదీ నుంచి 7 వరకు జరుగుతాయన్నా రు.డాక్టర్ ప్రసన్న రాణి మాట్లాడుతూ ముర్రుపాలు తాగిస్తేనే పిల్లల్లో రోగనిరోధకశక్తి పెరిగేందుకు అవకాశం ఉందన్నారు.పిల్లలకు తల్లిపాలతో అదనంగా ఆహారం అందించాలని తల్లులకు సూచించారు.ఈ కార్యక్రమంలో టాటా ట్రస్ట్, ప్రగతి స్వచ్ఛంద ప్రతినిధులు మాధవరావు, కల్పన, దివ్య,అంగన్వాడీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# 15న నెహ్రూ చౌక్ లో అంబేద్కర్ విగ్రహ శంకుస్థాపన



**గుడివాడ,ఆగష్టు 6 (వార్తాప్రభ) :** దళితులు ఎంతో కాలంగా నెహ్రూచౌక్‌లో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు కోసం ఎదురు చూస్తున్న సమయంలో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము చొరవతో ఈ నెల 15న ఏర్పాటు చేస్తున్నట్లు టిడిపి రూరల్ మండల అధ్యక్షుడు వాసే మురళీ తెలిపారు. బుధవారం స్థానిక ఏలూరు రోడ్డు లోని టిడిపి కార్యాలయం లోని ప్రజావేదిక లో ఏర్పాటు చేసిన విలేకర్లు సమావేశంలో మార్కెట్ యార్డు ఛైర్మన్ చాట్రగడ్డ రవి, మాజీ సర్పంచ్ అందుగుల ఏసుపాదం, డొక్కుమల శ్రీకాంత్, గద్దం ప్రకాశ్‌దాస్‌లతో కలసి వాసే మురళీ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో దళిత సంఘాలకు ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ఇచ్చిన హామిని నిలబెట్టుకునేందుకు, ఈ నెల 15న అంబేద్కర్ విగ్రహం శంకుస్థాపన అయన చేతుల మీదుగా జరుగుతుందన్నారు. మాట నిలబెట్టుకున్న ఎమ్మెల్యే వెనిగండ్లకు అన్ని దళిత సంఘాలు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతునట్లు చెప్పారు. పార్టీలకు అతీతంగా ప్రతి దళితులు, అంబేద్కర్ వాదులు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో దళిత టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# ఎన్‌టీఆర్ కాలనీలో పోలీసుల కార్డెన్ సెర్చ్



**గుడివాడ,ఆగష్టు 6 (వార్తాప్రభ) :** స్థానిక ఎన్‌టిఆర్ కాలనీలో బుధవారం తెల్లవారుజాము నుండి డియస్‌పి ధీరజ్ వినీల్ అధ్వర్యంలో పోలీసులు కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా డియస్‌పి ధీరజ్ వినీల్ మాట్లాడుతూ పట్టణంలోని ఎన్‌టిఆర్ కాలనీలో పోలీసు కార్డెన్ సెర్చ్ నిర్వహించడం వల్ల కొత్త వచ్చిన వారిని గుర్తించి వారి వద్ద నుండి సమాచరం సేకరిచడం జరిగిందన్నారు. అనుమానస్పందంగా ఉన్న 4గురు రౌడీషీటర్లును అదుపులోకి తీసుకోవడం జరిగిందన్నారు. ఈ సెర్చ్‌లో వాహనలకు గుర్తింపు పత్రాలు లేని 25 బైక్‌లను స్వాధీనం చేసుకున్నామన్నారు. గుడివాడ ప్రాంతంలో అనుమనితులు, అసాంఘిక శక్తులు ఉంటే తమకు సమాచారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో 3 సిఐలు, 9మంది ఎస్ఐలు, 70 మంది సిబ్బంది పాల్గొన్నారు.

# ఏపీకి వ్యూహాత్మక అంతరిక్ష కేంద్రం గా హోదా కల్పించండి

- కేంద్ర సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ కు ఏపీ ఎంపీలు వినతి

**కాకినాడ,ఆగష్టు 6 (వార్తాప్రభ) :** ఏపీకి వ్యూహాత్మక అంతరిక్ష కేంద్రంగా హోదా కల్పించాలని కేంద్ర సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ మంత్రి డాక్టర్ జితేందర్ సింగ్ కు ఆంధ్ర ప్రదేశ్ ఎంపీలు వినతి పత్రాన్ని అందజేశారు. న్యూఢిల్లీలో టెక్నాలజీ భవన్ లో సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ కేంద్ర మంత్రి డాక్టర్ జితేందర్ సింగ్ ను రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు నేతృత్వంలో ఎంపీల బృందం మర్యాదపూర్వకంగా కలిసింది.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ సమర్పించిన అనేక కీలక ప్రతిపాదనలను ఎంపీల బృందం కేంద్ర మంత్రి డాక్టర్ జితేందర్ సింగ్ కు అందజేశారు. ఆంధ్రప్రదేశ్ కు వ్యూహాత్మక అంతరిక్ష కేంద్రంగా హోదా కల్పించాలని,శాస్త్రీయ పరిశోధన మౌలిక సదుపాయాలు అందించాలని, అనంతపురం , సత్యసాయి జిల్లాలకు డాప్లర్ వాతావరణ రాడార్ కవరేజ్ కల్పించాలని రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు నేతృత్వంలోని ఎంపీల బృందం కేంద్రమంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ ను కోరారు. వ్యూహాత్మక శాస్త్ర మరియు సాంకేతిక రంగంలో జాతీయ



ప్రాధాన్యతలకు అనుగుణంగా తమ అభ్యర్థనను పరిగణంలోకి తీసుకోవాలని రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు గారు నేతృతంలోని ఎంపీల బృందం కేంద్ర మంత్రి డాక్టర్ జితేందర్ సింగ్ ను కోరారు.

# పంచాయతీ కార్యదర్శులకు, సచివాలయ ఉద్యోగులుకు ఘన సన్మానం



**కిర్లంపూడి,ఆగష్టు 6 (వార్తాప్రభ) :** కిర్లంపూడి మండలంలో ఐదు సంవత్సరాల పాటు గెద్దనా పల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శులు విజయ్ కుమార్ ,సురేష్ లకు సచివాలయ ఉద్యోగులకు ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. గెద్దనాపల్లి పంచాయతీ ఉప సర్పంచ్ పంతం సీతారామ నెహ్రూ అధ్యక్షతన జరిపించారు. సర్పంచ్ మొల్లేటి గంగాభవాని గంగాధర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో కొత్త పాత ఉద్యోగులు పాల్గొన్నారు.సర్పంచ్ వార్డు సభ్యులు పూలమాలలు దుశ్శాలువాలతో ఘనంగా సన్మానించి జ్ఞాపికలు అందచేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఇటువంటి పౌర సన్మానం పొందడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో వార్డు సభ్యులు భీశెటి శివాజీ నామన నాగేశ్వరరావు,పంతం దాసు, బిరిసి రాజేష్ ,జ్యోతుల దొరబాబు,దాడి త్రిమూర్తులు, పంచాయతీ కార్యదర్శి సిహెచ్ వివి రమణ, ఇనకోటి గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# శిథిలా వ్యవస్థకు చేరిన సచివాలయ భవనం



**పెనుగంచిప్రోలు, ఆగష్టు 6 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలు మండలం లోని అనిగండ పాడు గ్రామం లోని సచివాలయం -1 భవనం శిథిలా వ్యవస్థకు చేరిందని స్థానికులు తెలిపారు. ఇనుప కడ్డీలు బయటపడి ప్రమాదకరంగా మారిందని వాపోయారు. ఒక్కోసారి పెచ్చులు ఊడి మీద పడుతున్నాయని స్థానిక ప్రజలు అంటున్నారు. ఇంతకుముందు ఈ భవనం గ్రామ పంచాయతీ భవనంగా ఉండేదని తెలిపారు. దీనిపై అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని గ్రామ స్తులు కోరుతున్నారు.

# చూపుడు వేలుతో గ్యాస్ సిలిండర్ మంటను ఆపిన తాసిల్దార్ శాంతి లక్ష్మి



**పెనుగంచిప్రోలు, ఆగష్టు 6 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలు మండల తహసిల్దార్, శాంతి లక్ష్మి గ్యాస్ పై జరగబోయే ప్రమాదాలపై నివారణ కార్యక్రమం శ్రీ తిరుపతమ్మ అమ్మవారి ఆలయ ప్రాంగాణం లో బుధవారం చేపట్టారు. ఈ కార్యక్రమంలో మంట అంటుకున్న సిలిండర్ ను చూపుడు వేలుతో తాసిల్దార్ శాంతి లక్ష్మి ఆపడం జరిగింది. అక్కడున్న వారందరూ కూడా చప్పట్లతో తహసీల్దార్ ను అభినందించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ శాంతి లక్ష్మీ మాట్లాడుతూ ప్రమాదం మనం జాగ్రత్తగా లేకపోవటం వల్లే జరుగుతుందని, కొన్ని కొన్ని జాగ్రత్తలు తీసుకోవడం వల్ల మనం ప్రమాదాన్ని నివారించవచ్చని, అదేవిధంగా కంపెనీ గ్యాస్ పైపుల్ని వాడాలని, ఆర్డినరీ పైపులను వాడొద్దని తెలిపారు, గ్యాస్ సిలిండర్ తీసుకునే ముందు ఆ యొక్క సిలిండర్ ముగింపు తేదీని, ఓపెన్ చేసిన వెంటనే లీకేజ్ అవుతుందా లేదా మొదటిగా మనం చూసుకోవాలని తెలిపారు. ప్రతి ఒక్క మహిళ కూడా జాగ్రత్త పడితే మన కుటుంబంలో పెద్ద ఎత్తున జరగబోవు ప్రమాదాన్ని ఆపిన వారము అవుతామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఫైర్ ఆఫీసర్ కె శ్రీనివాసరావు రెవెన్యూ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

